విలేకరులు కావలెను

చట్టం మీ చుట్టం జాతీయ తెలుగు దిన పత్రిక

ప్రతి క్షణం ప్రజల పక్షం నిలబడే **చట్టం మీ చుట్టం** దినపత్రికకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

9581419999



# చట్టం మీ చుట్టం

జాతీయ తెలుగు దిన పత్రిక


## గడవు ముగుస్తోంది...

### ఇరాన్‌కుమరోమారు ట్రంప్ హెచ్చరిక



**వాషింగ్టన్,ఏప్రిల్4(చట్టం న్యూస్)** :అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు మరోసారి వార్నింగ్ ఇచ్చారు. తమతో ఒప్పందం చేసుకోవడానికి లేదా హర్మూజ్ జలసంధిని తెరవడానికి ఇరాన్ కు ఇచ్చిన పది రోజుల గడువు దగ్గరపడిందన్నారు. సమయం మించిపో తోందని, విధ్వంసానికి 48 గంటల సమయమే ఉందన్నారు. అంతా భగవంతుడి దయ! అంటూ ట్రూత్ సోషల్‌లో పోస్టు చేశారు. మరోవైపు అమెరికాకు చెందిన ఎఫ్-15 యుద్ధవిమానాన్ని ఇరాన్ కూల్చివేసిన విషయం తెలిసిందే. అయితే ఇందుకోసం అత్యాధునిక గగనతల రక్షణ వ్యవస్థలను ఉపయోగించినట్లు ఇరాన్ వెల్లడించింది. తమ గగనతలంపై పూర్తి నియంత్రణ ఉందని ఇరాన్ సైన్యం పేర్కొంది.


సంపుటి : 14 • సంచిక : 82 Simultaneously Published from Kurnool AP &TS, Bengaluru, Mumbai, Chennai, Kerala, Patna, Kolkata & Delhi ఆదివారం 5 ఏప్రిల్ 2026 • పేజీలు : 8 • వెల 2/-


## ఒంటిమిట్టలో నేత్రపర్వంగా చక్రస్నానం



**ఒంటిమిట్ట,ఏప్రిల్4(చట్టం న్యూస్)** : ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో చివరిరోజైన శనివారం ఆలయ సమీపంలోని పుష్కరిణిలో చక్రస్నానం నేత్రపర్వంగా జరిగింది. విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని పుణ్యస్నానాలు ఆచరించారు. ఆలయంలో ఉదయం

మిగతా 2వ పేజీలో..

## అమరావతిపై తీర్మానం శాశ్వతం కాదు

### సకాలంలో పూర్తి చేయకపోతే ఆలోచిస్తాం

### బొత్స సత్యనారాయణ సంచలన వ్యాఖ్యలు



**అమరావతి,ఏప్రిల్4 (చట్టం న్యూస్)**: ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో అమరావతి రాజధాని అంశంపై మరోసారి చర్చనీయాంశంగా మారేలా వైసీపీ నేత బొత్స సత్యనారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. అమరావతిపై తీర్మానం చేసినంత మాత్రాన అది శాశ్వతం కాదని, అసలు నిర్మాణం పూర్తి కావడం ద్వారానే రాజధాని స్థిరపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అమరావతికి తాము వ్యతిరేకం కాదని, ఆ పేరుతో

మిగతా 2వ పేజీలో..

## ఆందోళన కలిగిస్తున్న

# గ్యాస్ కొరత

### సంక్షోభంతో హోటల్, పరిశ్రమ కుదేలు

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు

**పల్నాడు,ఏప్రిల్4 (చట్టం న్యూస్)**: దేశవ్యాప్తంగా గ్యాస్, ఆయిల్ రంగాలలో ఏర్పడిన సంక్షోభం సాధారణ ప్రజలపై భారంగా మారిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు పేర్కొన్నారు. గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగి, రాష్ట్రంలో బ్లాక్ మార్కెటింగ్ విస్తరించిందని, చిన్న హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, వీధి వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని

మిగతా 2వ పేజీలో..




## 28 జిల్లాలతో కొత్తగా ఎపి మ్యాప్ విడుదల

### అమరావతి ప్రాంతానికి ప్రత్యేకంగా గుర్తింపు

**అమరావతి,ఏప్రిల్4** : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కోసం తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా రాష్ట్ర నూతన మ్యాప్‌ను విపత్తు నిర్వహణ శాఖ విడుదల చేసింది. మొత్తం 28 జిల్లాలతో కూడిన ఈ అధికారిక మ్యాప్‌ను ఈ నెల 2వ తేదీన ప్రచురించారు. ఇందులో అత్యంత కీలకమైన అంశం ఏంటంటే.. రాజధాని అమరావతి ప్రస్తావన, కొత్తగా ఏర్పడిన జిల్లాల సరిహద్దులను స్పష్టంగా పొందుపరిచారు. ఈ నూతన మ్యాప్‌లో రాజధాని అమరావతిని ప్రత్యేకంగా హైలెట్ చేశారు. గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్, పల్నాడు జిల్లాల సరిహద్దుల మధ్యలో అమరావతిని 'రాష్ట్ర రాజధాని' గా చూపుతూ మ్యాప్‌ను రూపొందించారు. అయితే అమరావతికి ప్రత్యేక బౌండరీలను కేటాయించకుండానే, ఆ ప్రాంతాన్ని రాజధానిగా గుర్తించడం గమనార్హం. ఈ నూతన మ్యాప్‌లో

మిగతా 2వ పేజీలో..




## దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదు

- సీట్లు కోల్పోతామన్న వాదనలో అర్థం లేదు
- కేరళ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ



**తిరువనంతపురం,ఏప్రిల్4 (చట్టం న్యూస్)**: జనాభా నియంత్రణతో దక్షిణాది రాష్ట్రాలు లోక్‌సభ స్థానాలు కోల్పోతాయంటూ చేస్తున్న వాదనల్లో నిజం లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. కొందరు కావాలనే ఈ వాదనను తెరపైకి తెచ్చారని అన్నారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ సారథ్యంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయెన్స్ అధికారంలోకి వస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఎల్డీఎఫ్ ఉద్వాసనకు కౌంట్‌డౌన్ మొదలైందని చెప్పారు. తిరువళ్లలో శనివారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో మోదీ మాట్లాడుతూ, కేరళ అభివృద్ధిపై కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ కూటమి ఎన్నడూ దృష్టి పెట్టలేదని, 2004-2014 మధ్య కేరళ అభివృద్ధికి అప్పటి కేంద్రంలోని యూపీఏ ప్రభుత్వం కేటాయించిన మొత్తం కంటే తమ ప్రభుత్వం ఎక్కువ కేటాయించిందని చెప్పారు. 'ఇంతకుముందు కూడా ఇక్కడకు వచ్చాను. కానీ ఈసారి అన్నివైపుల నుంచి మార్పు కోరుతున్న

మిగతా 2వ పేజీలో..

## అమరావతి నిర్మాణంలో

# జాప్యం సహించను



- చకచకా పనులు సాగి తీరాల్సిందే
- అధికారులు, కాంట్రాక్ట్ సంస్థలకు ఆదేశం
- అమరావతి చరిత్రలో అందరూ భాగస్వాములే
- నిర్మాణ పనులపై సమీక్షలో సిఎం చంద్రబాబు

**అమరావతి,ఏప్రిల్4 (చట్టం న్యూస్)**: రాజధాని అమరావతి పనుల్లో జాప్యం చేస్తున్న కాంట్రాక్ట్ సంస్థల తీరుపై ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి నిర్మాణాలు పూర్తి చేసి తీరాల్సిందే అని ఆదేశాలు జారీ చేశారు. రాజధాని నిర్మాణ పనులపై సీఎం చంద్రబాబు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నిర్మాణాలు చేస్తున్న కాంట్రాక్టర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్లు, పలువురు అధికారులపై ఆయన సీరియస్ అయ్యారు. అలాగే రాజధాని అమరావతి నిర్మాణ ప్రాంతాల్లో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదాలపైనా సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. ఈ సందర్భంగా నిర్మాణ సంస్థల తీరును తప్పుపట్టారు. నిర్మాణ సామగ్రికి రక్షణ కల్పించే బాధ్యత కాంట్రాక్ట్ సంస్థలకు లేదా? అంటూ ఆయన ప్రశ్నించారు. కాంట్రాక్ట్ సంస్థల నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వంపై విమర్శలు వస్తున్నాయని ఆగ్రహించారు. ఘటన తర్వాత కూడా కాంట్రాక్ట్ సంస్థలు, అధికారులు సరిగా స్పందించలేదని మండిపడ్డారు. రాజధాని నిర్మాణానికి ఇసుక, గ్రావెల్ సరఫరాలో ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆజ్ఞాపించారు. ఇసుక, గ్రావెల్ కొరతతో నిర్మాణ పనుల్లో జాప్యం జరగకూడదని సీఎం చంద్రబాబు చెప్పారు. అయితే, కృష్ణాజిల్లా అటవీ శాఖ అధికారుల వల్లే గ్రావెల్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని ముఖ్యమంత్రి దృష్టికి అధికారులు తీసుకెళ్లారు. అటవీ అధికారులతోనే

మిగతా 2వ పేజీలో..

## సిబిఎస్ఇ త్రిభాషా విధానంపై ఆగ్రహం

### ఇది హిందీని రుద్దే కార్యక్రమంగా ఉంది

### తమిళనాడు సిఎం స్టాలిన్ అభ్యంతరం



**చెన్నై,ఏప్రిల్4 (చట్టం న్యూస్)** : 2026-27 విద్యా సంవత్సరంలో 6వ తరగతి నుండి త్రిభాషా విధానాన్ని ప్రవేశపెట్టనున్నట్లు సిబిఎస్ఇ తాజాగా ప్రకటించింది. త్రిభాషా విధానంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె స్టాలిన్ శనివారం అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇది ప్రాంతీయ భాషల కంటే హిందీకి ఎక్కువ ప్రాధాన్యత నివ్వడానికి, ఆ భాషను బలవంతంగా రుద్దడానికి చేసే ప్రయత్నమేనని ఆయన మండిపడ్డారు. ఈ విధానం సమాఖ్యవాదాన్ని దెబ్బతీస్తుందని, హిందీ మాట్లాడని రాష్ట్రాలను అణచివేస్తుంది. పైగా విద్యార్థులు, ఉపాధ్యాయులపై అనవసర భారాన్ని మోపుతుందని స్టాలిన్ ఆరోపించారు. భారతదేశ భాషా వైవిధ్యాన్ని గౌరవించాలని, రాష్ట్రాలవ్యాప్తంగా విద్యార్థుల హక్కులను పరిరక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని స్టాలిన్ కోరారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. కాగా, 'జాతీయ విద్యా విధానం 2020కి అనుగుణంగా సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సిబిఎస్ఇ) విద్యార్థులు మూడు భాషల్ని చదవాలని తెచ్చిన కొత్త పాఠ్యప్రణాళిక విధానం నిష్కపటమైన విద్యా సంస్కరణ కాదు. ఇది హిందీని బలవంతంగా రుద్దాలని ఉద్దేశపూర్వకంగా చేసే ప్రయత్నం. ఇది బిజెపి హిందీని మాపై బలవంతంగా రుద్దుతుంది అన్న

మిగతా 2వ పేజీలో..

## పౌష్టికాహారంగా మధ్యాహ్న భోజనం

- షెడ్యూల్ ప్రకారం వంటకాలు
- పెనమలూరు స్కూల్‌ను తనిఖీ చేసిన మంత్రి కొల్లు



**మచిలీపట్నం,ఏప్రిల్4 (చట్టం న్యూస్)**:మధ్యాహ్న భోజనంపై విద్యార్థులు చాలా సంతృప్తిగా ఉన్నారని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సన్న బియ్యంతో పౌష్టికాహారంపై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులకు మంచి భోజనం అందిస్తున్నామని తెలిపారు. ఆకుకూరలు, పప్పు కూరలు ఏ రోజు ఏమి వడ్డించాలో ఓ షెడ్యూల్ ప్రకారం భోజనం అందిస్తున్నామని అన్నారు. ప్రతిరోజు భోజనంతో పాటు ఒక గుడ్డు కూడా విద్యార్థుల ఆరోగ్యం కోసం ఇస్తున్నామని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వంలో దొడ్డు బియ్యం, రేషన్ బియ్యంతో భోజనం పెట్టి విద్యార్థుల ఆరోగ్యంతో ఆడుకున్నారని విమర్శించారు. పెనమలూరు ప్రాంతంలోని ఓ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలను సందర్శించిన మంత్రి విద్యార్థులతో మాట్లాడి టీచర్ల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గతంలో లావు బియ్యంతో భోజనం వడ్డించేవారని, ప్రస్తుతం సన్న బియ్యంతో మంచి భోజనం పెడుతున్నారని మంత్రికి విద్యార్థులు చెప్పారు. ఆ తర్వాత

మిగతా 2వ పేజీలో..

## బాసర మాస్టర్ ప్లాన్‌కు సిఎం రేవంత్ ఓకే

- రూ.225 కోట్ల వ్యయంతో ఆలయ అభివృద్ధి
- ఆధ్యాత్మికత ఉట్టిపడేలా నిర్మాణాలు
- 6న బాసర ఆలయ అభివృద్ధి పనులకు సిఎం శంకుస్థాపన
- అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్షించిన రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,ఏప్రిల్4 (చట్టం న్యూస్)**: బాసర ఆలయ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించింది. సీఎం రేవంత్‌రెడ్డి ఈ నెల 6న బాసర సరస్వతి ఆలయం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. సుమారు రూ.225 కోట్ల వ్యయంతో ఆలయ అభివృద్ధి కార్యక్రమాలను

మిగతా 2వ పేజీలో..

## ఒంటిమిట్టలో నేత్రపర్వంగా చక్రస్నానం

**మొదటి పేజి తరువాయి..**

4 గంటలకు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి ఆలయ శుద్ధి, ఆరాధన నిర్వహించారు. ఉదయం 9.30 గంటలకు శ్రీ లక్ష్మణ సమేత సీతారాములవారు తిరుచ్చిలో, సుదర్శన చక్రత్తాళ్వార్ పల్లకిలో ఊరేగింపుగా పుష్కరిణి వద్దకు వేంచేశారు. ఉదయం 10.30 నుండి 11.15 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు వేడుకగా స్నపనతిరుమంజనం నిర్వహించారు. ఇందులో సీతారామ లక్ష్మణ సరసన చక్రత్తాళ్వార్లు పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనంతో అభిషేకాలు అందుకున్నారు. అనంతరం అర్చకులు వేదమంత్రోచ్చారణ నడుమ శాస్త్రోక్తంగా చక్రస్నానం నిర్వహించారు. రాత్రి 7 గంటలకు ధ్వజావరోహణంతో శ్రీకోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.

## 28 జిల్లాలతో కొత్తగా ఎపి మ్యాప్ విడుదల

**మొదటి పేజి తరువాయి..**

రాజధాని అమరావతిని ప్రత్యేకంగా హైలైట్ చేశారు. గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్, పల్నాడు జిల్లాల సరిహద్దుల మధ్యలో అమరావతిని.. రాష్ట్ర రాజధానిగా చూపుతూ మ్యాప్‌ను రూపొందించారు. ప్రజలకు పరిపాలనను మరింత చేరువ చేసేందుకు.. గతంలో ఉన్న 26 జిల్లాలకు అదనంగా.. ఇటీవల మార్కాపురం, పోలవరం అనే రెండు కొత్త జిల్లాలను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ రెండు జిల్లాల సరిహద్దులను కూడా తాజా మ్యాప్‌లో తెలియజేశారు. దీంతో ఏపీలో మొత్తం జిల్లాల సంఖ్య 28కి చేరింది. రాష్ట్ర విపత్తు నిర్వాహణ శాఖ ఈ మ్యాప్‌ను విడుదల చేయడం వెనుక ప్రధాన ఉద్దేశం.. ప్రకృతి వైపరిత్యాలు సంభవించినప్పుడు లేదా అత్యవసర పరిస్థితుల్లో జిల్లాల వారీగా సహాయక చర్యలు చేపట్టడానికి స్పష్టమైన భౌగోళిక సమాచారం ఉండటమే. కొత్త జిల్లాల ఏర్పాటు తర్వాత సరిహద్దుల విషయంలో ఉన్న సందిగ్ధతను ఈ మ్యాప్ తొలగించనుంది.

## ఆందోళన కలిగిస్తున్న గ్యాస్ కొరత

**మొదటి పేజి తరువాయి..**

విమర్శించారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట లోని సీపీఎం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో శ్రీనివాసరావు గ్యాస్ సంక్షోభంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.జీవనోపాధి కోల్పోయిన యువకులు, కార్మికులు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. అధికారులు మార్కెట్లో గ్యాస్ అందుబాటులో ఉందని చెబుతున్నా, వాస్తవానికి అది సామాన్య ప్రజలకు అందడం లేదని విమర్శించారు. కృష్ణా-గోదావరి బేసిన్‌లో పుష్కలంగా గ్యాస్ వనరులు ఉన్నప్పటికీ, ప్రైవేట్ కంపెనీలు రోజుకు సుమారు 21 వేల టన్నుల గ్యాస్‌ను తవ్వి ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నాయని, రాష్ట్రానికి మాత్రం సరిపడా సరఫరా జరగడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర అవసరం రోజుకు కేవలం 4 వేల టన్నులే అయినప్పటికీ, ఆ అవసరాన్ని కూడా తీర్చకపోవడం అన్యాయమని అన్నారు. దీనివల్ల విదేశాల నుంచి అధిక ధరలకు గ్యాస్ దిగుమతి చేసుకోవాల్సి వస్తోందని, ఆ భారాన్ని వినియోగదారులపై మోపుతున్నారని పేర్కొన్నారు. కృష్ణా-గోదావరి బేసిన్ గ్యాస్‌ను స్థానికంగా పైప్‌లైన్‌ల ద్వారా పీఎన్‌జీగా సరఫరా చేస్తే, గృహాలకు తక్కువ ధరకే గ్యాస్ అందుబాటులోకి వస్తుందని, ఇది సామాన్య ప్రజలకు, చిన్న వ్యాపారులకు పెద్ద ఊరట కలిగిస్తుందని వివరించారు. నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని అసెంబ్లీలో తీర్మానం ఆమోదించి, రాష్ట్రానికి న్యాయమైన గ్యాస్ వాటాను సాధించేందుకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. మా గ్యాస్-మా హక్కు' నినాదంతో వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. మొదటిగా రాజమండ్రిలో భారీ ప్రజాసభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం స్పందించకపోతే ప్రజా మద్దతుతో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

## మారం జగదీశ్వర్‌కు ఘన సన్మానం



ఉమ్మడి కరీంనగర్ జిల్లా / ఏప్రిల్ 4 ,(చట్టం బ్యూరో) కరీంనగర్ లోని టీఎన్జీవోస్ హాల్‌లో, టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులుగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన మారమ్ జగదీశ్వర్ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ గడప కోటేశ్ కుమార్ (గ్రానైట్ విలాసాగర్ డెవలప్‌మెంట్ కమిటీ జనరల్ సెక్రటరీ), శ్రీ మారమ్ స్వదేశ్ కుమార్ (వైస్ ప్రెసిడెంట్), శ్రీ రుద్ర ఆంజనేయులు, శ్రీ కొండ రాజయ్య (ట్రెజరర్స్) అలాగే సభ్యులు శ్రీ గడప నారాయణ శ్రీ గడప సత్యనారాయణ, ఇల్లంతకుంట సుదర్శనాచారి, భాస్కర్ చారి పాల్గొని గౌరవ అతిథిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాల్గొన్న వారందరూ శ్రీ మారమ్ జగదీశ్వర్ గారికి అభినందనలు తెలియజేస్తూ, వారి నాయకత్వంలో సంఘం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

## మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుంది.

### తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కా మహబూబ్ రెడ్డి ,జక్క ఇంద్రసేనారెడ్డి.



**మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ ,ఏప్రిల్ 4 (చట్టం న్యూస్) :** పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మరియు టిపీసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ల ఆదేశాల మేరకు బాధిత కుటుంబాలను పరామర్శించిన తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కా మహబూబ్ రెడ్డి ,జక్క ఇంద్రసేనారెడ్డి. ఇంద్రసేనారెడ్డి. చీకటయపాలెం గ్రామానికి చెందిన చంటి వీరయ్య (65 )మరియు దైద లక్ష్మి ఇటీవల వివిధ కారణాలతో మరణించారు.. విషయం తెలుసుకున్న తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మడిపల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి జక్కా మహబూబ్ రెడ్డి, మరియు జక్కా ఇంద్రసేన రెడ్డి లు చీకటయపాలెం గ్రామ సర్పంచ్ చిదురాల కృష్ణమూర్తి మరియు గౌతమ్ రెడ్డి ల ఆలోచన మేరకు చీకటాయపాలెం గ్రామ బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి 25కేజీల బియ్యం మరియు ఒక్కొక్కరి కి 3000 రూపాయల చొప్పున నగదుని అందజేశారు.. అనంతరం మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చి పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మరియు టిపీసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డిల సహకారంతో అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి సధాకర్, ఫతేపురం గ్రామ సర్పంచ్ ఇట్టే మాధవరెడ్డి, వల్లపు రాఘవులు,చీకటాయపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు దుండి వీరన్న, గ్రామ ఉపసర్పంచ్ పోడకంటి సరస్వతి శేఖర్, వార్డు సభ్యులు మరియు గ్రామస్తులు ఏకాంబరం, వేల్పుకొండ స్వప్న ఉపేందర్, కటకం రమేష్,గజ్జి మనోహర్, ఓరుగంటి వెంకన్న,పల్లె యాకన్న, బూర్గుల దస్తగిరి, పులి రామచంద్రు, వేల్పు కొండ యాకయ్య, నరసింహ,మడిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెన్నం సోమిరెడ్డి, మాజీ సర్పంచ్ రావుల వెంకటరెడ్డి, గ్రామపాటి ప్రధాన కార్యదర్శి,వల్లంల వెంకటేశ్వర్లు,మడిపల్లి గ్రామ 2వ వార్డు మెంబర్ మహంకాళ సంపత్, బీసీ సెల్ మడిపల్లి అధ్యక్షులు కృష్ణ యాదవ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు వేల్పుల వెంకన్న, మహంకాళి రవి,యర్రం రాజు,నడిగడ్డ మధు,తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి నిర్మాణంలో జాప్యం సహించను

**మొదటి పేజి తరువాయి..**

అసలు సమస్య వస్తోందన్నారు. ఈ సందర్భంగా కృష్ణా జిల్లా అటవీశాఖ అధికారుల తీరుపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధానికి అవసరమైన ఇసుక, గ్రావెల్ గ్రీన్ ఛానెల్ ద్వారా వెళ్లాలని ఆదేశించారు. మెటీరియల్ సరఫరాలో ఎవరి ఒత్తిళ్లకూ లొంగొద్దని హుకుం జారీ చేశారు. ఎవరైనా ఇబ్బంది పెట్టేందుకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రతి అంశాన్నీ వక్రీకరించేలా కొందరు రాజకీయాలు చేస్తున్నారని.. ఇలాంటి పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉండాలి కదా? అంటూ సున్నితంగా హెచ్చరించారు. రగరాని ఘటనలు జరిగితే వెంటనే అలర్ట్ చేయాల్సిన బాధ్యత లేదా? అంటూ కాంట్రాక్ట్ సంస్థలను చంద్రబాబు ప్రశ్నించారు. ప్రభుత్వంపై బురద జల్లేందుకు కొందరు సిద్ధంగా ఉన్నారన్నారు. నిర్మాణ సంస్థలు సమర్థులైన ప్రాజెక్ట్ మేనేజర్లను నియమించుకోవాలన్నారు. అలా చేయకుంటే ఆ ప్రభావం ప్రభుత్వంపై పడుతుందన్నారు సీఎం. ఇలాంటి నిర్లక్ష్యపు ధోరణిని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించమని సీఎం చంద్రబాబు వారికి తేల్చి చెప్పారు. ప్రస్తుతం రాజధాని నిర్మాణ స్థలంలో సుమారు 20 వేల మంది కార్మికులు, నిపుణులు పని చేస్తున్నారు. ప్రతి నిర్మాణ సంస్థ ఎంత మేరకు పనులు పూర్తి చేసింది, టార్గెట్లను ఎంతవరకు సాధించింది అనే విషయాలపై పనుల వారీగా ముఖ్యమంత్రి సమీక్ష చేశారు. కార్మికుల సంఖ్య, యంత్రాల వినియోగం వంటి అంశాలపై కూడా సమగ్ర చర్చ చేపట్టారు. వారం, నెలవారీ టా÷-గ్గ÷ట్‌లు నిర్దేశిరచుకుని పనులు పూర్తి చేయాలని అధికారులు, సంస్థల ప్రతినిధులకు



ముఖ్యమంత్రి సూచించారు. వర్షాకాలం ముందు పూర్తి చేయాల్సిన పనులపై అధికారులు తమ లక్ష్యాలను సీఎంకు వివరించారు. రాజధాని నిర్మాణాన్ని కేవలం కాంట్రాక్ట్ వర్క్‌గా చూడొద్దని.. ఇప్పుడు పనులు చేపట్టే వారంతా చరిత్రలో భాగస్వాములవుతున్నట్టే అని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు తెలిపారు. 'నిర్మాణ సంస్థలుగా మీరు ఎన్నో ప్రాజెక్టులు చేసి ఉంటారు... కానీ రాజధాని నగరాన్ని నిర్మించే అవకాశం అందరికీ దక్కదు. రాజధానిని అద్భుతంగా, వినూత్నంగా నిర్మించేందుకు అపార అవకాశాలున్నాయి. అమరావతిని ఫ్యూచర్ సిటీగా నిర్మించాలనే ప్రభుత్వ ఆలోచనను క్షేత్రస్థాయిలో అమలు చేసి చూపించాల్సింది మీరే. నాణ్యతతో నిర్మాణాలు ఉండాలి... కాస్ట్ ఎఫెక్టివ్ చర్యలు తీసుకోవాలి. గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ వంటి వాటిని వినియోగించుకోవాలి. రాజధాని ప్రతిష్ఠను పెంచేలా ఎవరికైనా ఆలోచనలు వస్తే వాటిని ప్రభుత్వంతో పంచుకోవచ్చు. ప్రభుత్వం నిర్దేశిరచిన సమయానికి నిర్మాణం పూర్తి చేసి తీరాల్సిందే. ఈ విషయంలో ఏ మాత్రం రాజీ ఉండదు. మ్యాన్ పవర్ పెంచుకోవాల్సిన అవసరం ఉంది. ప్రతి నిర్మాణం సకాలంలో పూర్తి చేయాలి' అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఈ సమీక్షకు మంత్రి నారాయణ, సీఆర్డీఏ, ఏడీసీ ఉన్నతాధికారులు, రాజధాని నిర్మాణ పనులు చేపట్టిన వివిధ సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు.

ప్రస్తుతం రాజధాని ప్రాంతంలో వివిధ దశల్లో రూ.57,821 కోట్ల విలువైన పనులు కొనసాగుతున్నాయి. హౌసింగ్, రోడ్లు, ట్రంక్ ఇన్‌ఫ్రాస్టక్చర్, ఎల్‌పీఎస్ ఇన్‌ఫ్రాస్టక్చర్‌తో పాటు అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయం వంటి ఐకానిక్ భవనాల నిర్మాణం వేగంగా జరుగుతోంది. వైసీపీ ప్రభుత్వం నిలిపివేసిన, రద్దు చేసిన పనుల సంబంధిత వివాదాలు, సమస్యలను పరిష్కరించి సీఆర్డీఏ మళ్లీ పనులను చేపట్టింది. నాటికి నేటికి నిర్మాణ వ్యయం పెరగడం వంటి సవాళ్లను అధిగమించి టెండర్లు పూర్తి చేసి పనులను అప్పగించింది సీఆర్డీఏ.

# సిబిఎస్ఇ త్రిభాషా విధానంపై ఆగ్రహం

**మొదటి పేజి తరువాయి..**

ఆందోళనల్ని నిజం చేస్తుంది. భారతీయ భాషలను ప్రోత్సహించే ముసుగులో బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం భారతదేశపు గొప్ప, వైవిధ్యభరితమైన భాషా వారసత్వాన్ని క్రమపద్ధతిలో అణచివేస్తూ, హిందీని ప్రాధాన్యతనిచ్చే కేంద్రీకరణ ఎజెండాను దూకుడుగా ముందుకు తీసుకెళ్తోంది. మూడు భాషల సూత్రం అని పిలిచేది వాస్తవానికి హిందీ మాట్లాడని ప్రాంతాలలోకి హిందీని విస్తరించడానికి ఉద్దేశించిన ఒక రహస్య యంత్రాంగం. కేంద్ర ప్రభుత్వ పాఠ్య ప్రణాళిక విధానం హిందీ మాట్లాడే విద్యార్థులకు నిర్మాణాత్మకంగా ప్రాధాన్యతనిస్తుంది. నిష్పక్షపాతాన్ని, సమాఖ్యవాదాన్ని, ప్రాంతీయ సమానత్వాన్ని దెబ్బతీస్తుంది' అని స్టాలిన్ ఎక్స్ పోస్టులో విమర్శించారు. ఇలాంటి విధానాలు భారతదేశ భాషా వైవిధ్యానికి ముప్పు కలిగిస్తాయని స్టాలిన్ హెచ్చరించారు. విద్యార్థుల హక్కులు, ప్రాంతీయ గుర్తింపు కోసం నిలబడాలని తమిళనాడులోని ఏఐఏడిఎంకె, దాని ఎన్‌డిఎ మిత్రపక్షాలకు ఆయన పిలుపునిచ్చారు.

÷-రిభాషా విధానం వల్ల దక్షిణాది రాష్ట్రాల విద్యార్థులను హిందీని నేర్చుకోవడం తప్పనిసరి చేస్తుంది. మరి హిందీ మాట్లాడే రాష్ట్రాల విద్యార్థులు తమిళం, తెలుగు, కన్నడ, మలయాళం, లేదా బెంగాలీ, మరాఠీ వంటి భాషలను కూడా తప్పనిసరిగా నేర్చుకుంటారా? దక్షిణాది రాష్ట్రాల విద్యార్థులకు, ఉత్తరాది రాష్ట్రాల విద్యార్థులకు మధ్య నేర్చుకునే విధానంలో స్పష్టత లేదు. ఈ విధానం ఏకపక్షంగా హిందీని రుద్దడమనే వివక్షాపూరిత స్వభావాన్ని బయటపెడుతుంది. ఈ వైరుధ్యం ఆమోదయోగ్యం కాదు. కేంద్ర ప్రభుత్వం కేంద్రీయ విద్యాలయ సంఘటన్ పాఠశాలల్లో తమిళాన్ని తప్పనిసరి భాషగా చేయడంలో విఫలమైంది. తమిళ భాషను బోధించడానికి తమిళ ఉపాధ్యాయులను నియమించడంలో విఫలమైంది. మరి ఇప్పుడు అదే కేంద్ర ప్రభుత్వం భారతీయ భాషలను ప్రోత్సహించడంపై రాష్ట్రాలకు ఉపన్యాసాలు ఇవ్వాలని చూస్తోందని స్టాలిన్ ఎద్దేవా చేశారు. ఇది భాషల పట్ల కేంద్రం చూపే వైఖరి నిబద్ధత కాదు.. పచ్చి కపటత్వం అని స్టాలిన్ ఎక్స్ పోస్టులో ధ్వజమెత్తారు. మిళనాడు అనేక ఇతర రాష్ట్రాలు లేవనెత్తి చట్టబద్ధమైన, స్థిరమైన ప్రజాస్వామ్యయుతమైన ఆందోళనలను పక్కనపెట్టి, హిందీని రుద్దడానికి కేంద్ర ప్రభుత్వం నిశ్చయించుకున్నట్లు కనిపిస్తోంది. ఈ విధానం సహకార సమాఖ్యవాద సూత్రాలకు విరుద్ధం. లక్షలాది మంది భారతీయుల భాషా గుర్తింపు అవమానించడమే అని స్టాలిన్ అన్నారు. ఈ నేపథ్యంలో తమిళనాడులోని తిరు పళనిస్వామి నేతృత్వంలోని ఏఐఏడిఎంకె, దాని ఎన్‌డిఎ మిత్రపక్షాలు ఈ రుద్దకాన్ని అంగీకరిస్తాయా? లేక ఒక్కసారైనా మన విద్యార్థుల హక్కులు, గుర్తింపు, భవిష్యత్తు కోసం నిలబడతాయా? అని స్టాలిన్ ఎక్స్ పోస్టులో ప్రశ్నించారు.

--------------

# అమరావతిపై తీర్మానం శాశ్వతం కాదు

**మొదటి పేజి తరువాయి..**

జరిగే అవినీతికి మాత్రమే వ్యతిరేకమని అన్నారు. అమరావతి మాకు ప్రయారిటీ కాదు. అది మాకు శాసన రాజధాని మాత్రమే. అలాంటప్పుడు మేమెందుకు రూ.లక్షా పదివేల కోట్లు ఖర్చు చేస్తాం? అమరావతి పనులు వేగంగా పూర్తి చేయాలి. సీఎం చంద్రబాబు అమరావతిని జాప్యం చేస్తే మేం ఇంకో ఆలోచన చేస్తాం అని బొత్స అన్నారు.రాష్ట్రంలో రైతులు, విద్యార్థులు, సామాన్య ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నప్పటికీ, అమరావతి అంశం చుట్టూనే ప్రభుత్వం, మీడియా తిరుగుతోందని బొత్స విమర్శించారు. ప్రజల అసలు సమస్యలను పక్కన పెట్టి ఒకే అంశంపై దృష్టి సారించడం దురదృష్టకరమని అన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు లభించడం లేదని, మామిడి పండ్లలో కూడా కల్తీ జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అమరావతి నిర్మాణం విషయానికి వస్తే, గతంలో టీడీపీ ప్రభుత్వంలో కేవలం 5 శాతం పనులే పూర్తయ్యాయని బొత్స పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు దాటిపోయినా పనులు ఎందుకు ముందుకు సాగడం లేదని ప్రశ్నించారు. ఇప్పటివరకు అమరావతిపై ఎంత ఖర్చు చేశారు, ఎంత ఫిజికల్‌గా పనులు జరిగాయి, ఎంత మొత్తాన్ని అడ్వాన్స్‌లుగా ఇచ్చారు అనే వివరాలను వెల్లడించాలని డిమాండ్ చేశారు. అమరావతి నిర్మాణ వ్యయం మొదట లక్ష 16 వేల కోట్లుగా అంచనా వేయగా, ఇప్పుడు అది రెండు లక్షల కోట్లకు పెరిగిందని ఆయన చెప్పారు. నిర్మాణ వ్యయాల్లో భారీ పెరుగుదలపై కూడా స్పష్టత ఇవ్వాలని కోరారు. అలాగే అమరావతిలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, న్యాయమూర్తులు, ప్రభుత్వ ఉద్యోగుల కోసం నిర్మించిన భవనాలను పూర్తి చేసి ఎందుకు కేటాయింపులు చేయలేదని ప్రశ్నించారు. ప్రత్యేక హోదా అంశాన్ని కూడా ప్రస్తావిస్తూ, పార్లమెంట్‌లో అమరావతిపై చూపిన శ్రద్ధను ప్రత్యేక హోదా సాధనపై ఎందుకు చూపలేదని ప్రశ్నించారు బొత్స. ప్రత్యేక హోదా వస్తే ముంబై స్థాయి నగరాలు, అనేక అభివృద్ధి కేంద్రాలు రాష్ట్రంలో ఏర్పడే అవకాశముందని అన్నారు. అమరావతిని ఆపేయాలని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఎక్కడా చెప్పలేదని స్పష్టం చేసిన బొత్స, ప్రభుత్వం ముందుగా నిర్మాణ పనులను పూర్తి చేసి తరువాతే ప్రకటనలు చేయాలని సూచించారు. కేవలం పేర్లు పెట్టడం లేదా ప్రకటనలు చేయడం ద్వారా అభివృద్ధి సాధ్యం కాదని విమర్శించారు. మొత్తంగా అమరావతి అంశంలో రాజకీయ విమర్శలు ముదురుతున్న నేపథ్యంలో, బొత్స సత్యనారాయణ వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చకు దారి తీసే అవకాశముంది.

## దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదు

**మొదటి పేజి తరువాయి..**

బలమైన సంకేతాలు కనిపిస్తున్నాయి. కేరళలో అతిపెద్ద మార్పు రాబోతోంది. తొలిసారి బీజేపీ-ఎన్డీయే ప్రభుత్వం కేరళలో అధికారంలోకి రాబోతోంది' అని మోదీ ధీమా వ్యక్తం చేశారు. ఎల్డీఎఫ్-యూడీఎఫ్ ప్రభుత్వాలు ఎప్పుడూ ఈ ప్రాంతం గురించి పట్టించుకోలేదని, రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని, చాలా ఏళ్లుగా ఒక్క ప్రధాన బ్రిడ్జి కూడా నిర్మించ లేదని, మెడికల్ కాలేజీ పరిస్థితి దయనీయంగా ఉందని విమర్శించారు. కనీస మౌలిక సదుపాయాలు లేకుండా జీవన ప్రమాణాలు ఏ స్థాయిలో ఉంటాయనేది ఎవరైనా ఊహించవచ్చని అన్నారు. ఎన్డీయే విధానాలతో ప్రతి ఒక్క వర్గానికి, ముఖ్యంగా మహిళలు ఎంతో లబ్ది పొందుతున్నారని ప్రధాని అన్నారు. వలస కార్మికులకు ఉద్యోగాలు కల్పన కేరళలో అతిపెద్ద సమస్యగా ఉందని, బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని సమస్యలను పరిష్కరిస్తామని, ఇది మోదీ ఇచ్చే హామీ అని ప్రధాని భరోసా ఇచ్చారు. ఈశాన్య రాష్ట్రాలు, గోవా తరహాలోనే కేరళను అభివృద్ధి చేస్తామని అన్నారు. శబరి రైల్వే ప్రాజెక్టు నిలిచిపోవడానికి ఎల్‌డీఎఫ్ కారణమని విమర్శించారు. బీజేపీ డబుల్ ఇంజన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అన్ని అడ్డంకులూ తొలగిపోతాయని భరోసా ఇచ్చారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే ఈశాన్య రాష్ట్రాల్లో మాదిరిగా అభివృద్ధి ప్రాజెక్టులు చేపడతామన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతల తీరుపై మండిపడ్డ ఆయన.. పశ్చిమాసియా అంశంపై భయాన్ని సృష్టించే వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. కేరళలో శబరిమల రైల్వే ప్రాజెక్టు కొత్త అవకాశాలను తీసుకురాగలదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇది శబరిమలకు ప్రత్యక్ష అనుసంధానాన్ని మెరుగుపరుస్తుందని.. స్థానిక వ్యాపారాలకు కొత్త ఊపునిస్తుందని చెప్పారు. యువతకు కొత్త ఉపాధి మార్గాలను తెరుస్తుందని వివరించారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును అసంపూర్తిగా వదిలేసిందని విమర్శించారు. భాజపా డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇలాంటి అడ్డంకులన్నీ తొలగిపోతాయన్నారు.కాగా, కేరళ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 9న ఒకే విడతలో జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

## బాసర మాస్టర్ ప్లాన్‌కు సిఎం రేవంత్ ఓకే

**మొదటి పేజి తరువాయి..**

ప్రారంభించనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించి సమగ్ర మాస్టర్ ప్లాన్ ఇప్పటికే సిద్ధం కాగా, ఆలయాన్ని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని సీఎం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాలమైన రహదారులు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఆలయ పరిసరాల్లో పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా ఈవీ వాహనాలనే అనుమతించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా కఠిన నిబంధనలు అమలు చేయాలని స్పష్టం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో ఆలయ పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా నియంత్రణలు ఉండాలని సీఎం పేర్కొన్నారు. భక్తులకు సౌకర్యాలు కల్పిస్తూ, ఆలయాన్ని అభివృద్ధి చేసే దిశగా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశంచేశారు. బాసర ఆలయ అభివృద్ధిపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను సీఎంకు అధికారులు వివరించారు. మాస్టర్ ప్లాన్‌పై అధికారులకు పలు సూచనలు చేశారు సీఎం. ఆలయ అభివృద్ధి అద్భుతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భక్తుల విశ్వాసాలను గౌరవిస్తూ, శాస్త్ర ప్రకారం ఆలయ అభివృద్ధి ఉండాలని సూచించారు. భవిష్యత్తు అవసరాలను, రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాలమైన రోడ్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆలయ పరిసరాల్లో ఈవీ వాహనాలను మాత్రమే వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా నిబంధనలు కఠినతరం చేయాలని ఆదేశించారు. తిరుమల తరహాలో అన్ని ఆలయాల పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా నిబంధనలు ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సమావేశానికి మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ నెల 6న బాసర ఆలయ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. రూ.225 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు.

## పౌష్టికాహారంగా మధ్యాహ్న భోజనం

**మొదటి పేజి తరువాయి..**

విద్యార్థులకు మంత్రి, ఎమ్మెల్యే స్వయంగా భోజనం వడ్డించి, వారితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం కింద విద్యార్థుల ఆరోగ్యమే ప్రధాన ఎజెండాగా భోజనాలు పెడుతున్నామని చెప్పారు. రాష్ట్రంలో సుమారు 2500 పాఠశాలలకు మోడల్ కిచెన్లు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి ప్రకటించారు. ఈ పథకానికి మాత్రమే 2162 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు ప్యూర్గి÷డ్ మంచినీరు కూడా అందిస్తున్నామని చెప్పారు. మంత్రి నారా లోకేశ్ మధ్యాహ్న భోజన పథకంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. ప్రతిపక్షాలు కావాలని కుట్రలు చేస్తున్నాయని మంత్రి ఆరోపించారు. పాఠశాలల్లో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌లు నిర్వహించి విద్యార్థుల స్థితిగతులను తల్లిదండ్రులకు తెలిసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తమ ప్రభుత్వంలో మెగా డీఎస్సీతో ఖాళీగా ఉన్న పోస్టులన్నీ భర్తీ చేశామని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు. విద్యాశాఖపై మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. గతంతో పోలిస్తే మధ్యాహ్న భోజనం చేసే విద్యార్థుల సంఖ్య 100 శాతం పెరిగిందని చెప్పారు. మంత్రి కొల్లు రవీంద్రతో కలిసి విద్యార్థులతో భోజనం చేయడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు. నెలలో ఒక్కసారైనా ప్రజా ప్రతినిధులు పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ సూచించారు.

# దేశంలో ఎక్కడా లేని విధంగా పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యచరణ అమలు

- పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్
- రైతు సంక్షేమం, అణగారిన వర్గాల అభివృద్ధి, విద్య, వైద్యం సంక్షేమంపై అధిక నిధులు కేటాయిస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వం
- శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్
- క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలుకు పకడ్బందీ చర్యలు
- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్





**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 04,(చట్టం న్యూస్) :** మహబూబాబాద్ పట్టణంలోని బాలాజీ గార్డెన్లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసి, సన్నబియ్యం లబ్ధిదారులతో కలిసి భోజనం చేసిన మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఈ సందర్భంగా మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ లోని ఇందిరమ్మ ప్రభుత్వం అని, గిరిజన జిల్లా అయిన మహబూబాబాద్ లో గడ్డి మందు ద్వారా క్షణిక ఆవేశంతో అనేకమంది యువత ప్రజలు చనిపోయారని అట్టి మందును బ్యాన్ చేసినందుకు ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు,

మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ మాట్లాడుతూ రైతు సంక్షేమం, అణగారిన వర్గాల అభ్యున్నతి, గ్రామాలు పట్టణాల అభివృద్ధికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తూ ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు,

మహబూబాబాద్ నియోజకవర్గంలోని (92) మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ప్రజలకు మంజూరు అయిన చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని, సన్న బియ్యం పథకం ద్వారా ఏప్రిల్, మే, జూన్, మూడు నెలలకు సంబంధించి జిల్లాలోని (558) రేషన్ షాపుల ద్వారా, 2,77,973, మంది కార్డుదారులకు, 15, 734,361 మెట్రిక్ టన్నులు ఏప్రిల్ నెలలో ఒకటేసారి 8,22,548 మంది లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, నియోజకవర్గం లోని 190 రేషన్ దుకాణాల ద్వారా, 1,02,867, కార్డుదారులకు, 3,07,846 లబ్ధిదారులకు, 23,531,1.1100 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు,

99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామ, పట్టణ స్థాయిలలో గ్రామసభలు నిర్వహించి షెడ్యూలు ప్రకారం రైతుల సంక్షేమం పేద ప్రజల కు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, సన్న రకాలకు బోనస్, చేయూత పెన్షన్లు, గృహ జ్యోతి 2 యూనిట్ల ఉచిత విద్యుత్ పంపిణీ, కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్, కొత్త రేషన్ కార్డులు మంజూరు తదితర అనేక పథకాలు, ప్రవేశపెట్టి నిధులు కేటాయిస్తూ క్షేత్రస్థాయిలో అర్హులైన లబ్ధిదారులందరికీ అందించడం జరుగుతుందన్నారు,

పట్టణంలోని వైద్య కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు మెరుగైన వేగవంతమైన వైద్య సేవలు అందించడం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, గడ్డి మందు నివారణకు మహబూబాబాద్ శాసనసభ్యులు చర్యలు తీసుకోవడం ఆ మందును ప్రభుత్వం బ్యాన్ చేయడం ప్రజలు హర్షం వ్యక్తం చేశారు,

జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే అన్ని సంక్షేమ పథకాలు జిల్లాలోని అర్హులైన ప్రతి ఒక్కరికి అందించి వారి అభ్యున్నతికి కృషి చేయడం కోసం జిల్లా యంత్రాంగం ఎప్పుడు ముందుంటుందని, సన్న బియ్యం లబ్ధిదారులతో కలిసి భోజనం చేయడం సంతోషంగా ఉందని ఆమె అన్నారు, ఈ సమావేశంలో మహబూబాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, మున్సిపల్ చైర్ పర్సన్ జ్యోతి, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, సంబంధిత సర్పంచులు, లబ్ధిదారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫీజు బకాయిలపై హైకోర్టు తీర్పు సరికాదు

- పేద విద్యార్థులు చదువులకు తీవ్ర నష్టం
- ప్రభుత్వ హామీలతో కళాశాల విద్యార్థులను చేర్చుకున్నారు
- ఫీజుల కోసం విద్యార్థులు ఇబ్బందులకు గురి చేయడం సరికాదు
- ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాగం లోకేష్



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 4,(చట్టం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఫీజు బకాయిలపై ఇచ్చిన తీర్పులో విద్యార్థుల నుండి వసూలు చేసుకుని ప్రభుత్వం ఇచ్చిన తర్వాత తిరిగి విద్యార్థులకు చెల్లించాలన్న తీర్పు సరైనది కాదని ఇది విద్యార్థుల చదువుల అభివృద్ధికై కొడలి పెట్టారని హైకోర్టు తీర్పును పున సమస్కరణ చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాగం లోకేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేట్ కళాశాలలు ప్రభుత్వం ప్రకటించిన ఫీజు పథకం అమలు చేస్తామని అంగీకారాన్ని తెలిపి విద్యార్థులను చేర్చుకున్నారని అలాంటిది ప్రైవేట్ యజమానియాలను బకాయిలు చెల్లించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వకుండా విద్యార్థుల నుండి వసూలు చేసుకోండి అనే తీర్పు సరైంది కాదని ఇది అణగారిన వర్గాల నుండి ఇప్పుడు ఉన్నంత విద్యలోకి వస్తున్న ప్రధానంగా ఈ ఫీజులు పొందేవారు పేద విద్యార్థుల్లో వారిలో రాష్ట్రంలో 14 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థుల ఈ పథకం కింద లబ్ధి పొందుతున్నారని వారిని తీర్పు వలన మరింత వేధింపులకు గురవుతున్నారని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు గుగులోతు వంశీ పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ప్రవేట్ యాజమాన్యాలు బకాయిలు రావడం లేదని పేద విద్యార్థులు సర్టిఫికెట్ ఇవ్వకుండా వేధింపులు గురి చేస్తున్నారని దీనివల్ల గతంలో విద్యార్థులు ఆత్మహత్యలు కూడా చేసుకున్నారని అన్నారు. ప్రభుత్వం తక్షణమే రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేసే సమస్య పరిష్కారం కృషి చేయాలని కోరారు. హైకోర్టు తీర్పును పునసమీక్ష చేసి ప్రభుత్వానికి తక్షణమే పెండింగ్ ఫీజు బకాయిలు విడుదల కోసం ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

-----------

# వేదం స్కూల్లో యూకేజీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ వేడుకలు






**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / ఏప్రిల్ 4,( చట్టం బ్యూరో) :** స్థానిక రాంనగర్లోని వేదం ఉన్నత పాఠశాలలో యూకేజీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 47వ డివిజన్ కార్పొరేటర్ గాజా రమ శివరాం గారు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పాఠశాల కేవలం పాఠ్యబోధనకే పరిమితం కాకుండా విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తోందని తెలిపారు. కరీంనగర్లోని ఇతర కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా వేదం ఉన్నత పాఠశాల ఉత్తమ విద్యను అందిస్తూ, విద్యార్థుల్లో సాంస్కృతిక, సామాజిక అవగాహనను పెంపొందిస్తున్నదని ప్రశంసించారు.

## సహ చట్టం నోటీసులు



**కొడిమ్యాల, ఏప్రిల్ 4(చట్టం) :** సామాన్యుడికి వజ్రాయుధంగా సమాచార హక్కు చట్టం ఏర్పడి 20 ఏండ్లు గడుస్తున్నప్పటికీ వివిధ ప్రభుత్వ శాఖలలో ఏదో ఒక సాకుతో నేటికీ దరఖాస్తులకు సమాచారం ఇవ్వకుండా తిరస్కరించడం జరుగుతుందని జగిత్యాల జిల్లా సమాచార హక్కు చట్టం అధ్యక్షులు అక్కపెల్లి రవీందర్ అన్నారు. 2022 డిసెంబర్ 01 న రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాశాఖ అధికారికి సహ చట్టం కింద దరఖాస్తు చేస్తూ..రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన పలు పాఠశాలల వివరాలు, పర్యవేక్షణ విధానాలు, నిధులు వాటి వివరాలు కావాలని రిజిస్టర్ పోస్టు ద్వారా రవీందర్ దరఖాస్తు చేసుకున్నాడు. అయితే అధికారులు సరియగు పూర్తి సమాచారం ఇవ్వకపోవడం వలన పూర్తి సమాచారం కావాలని పలుమార్లు అడిగినా కూడా ఇవ్వకపోవడంతో 2023 డిసెంబర్ నెలలో రాష్ట్ర కమిషనర్ కు అప్పీల్ చేయడం జరిగింది. దరఖాస్తును పరిశీలించిన కమిషనర్ దరఖాస్తుదారుడితో పాటు రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాశాఖ సహ చట్టం అధికారులు అవసరమైన నివేదికలతో తెలంగాణ సమాచార కమిషన్ కార్యాలయం హైదరాబాద్ లో ఈ నెల 23 న(గురువారం)వ్యక్తిగతంగా హాజరు కావాలనే ఆదేశాలు జారీ చేయడం జరిగిందని రవీందర్ మీడియాకు తెలిపారు.

## ముగిసిన ప్రశిక్షయ అభియాన్ కార్యక్రమం



**ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం ఏప్రిల్ 4 చట్టం ప్రతినిధి :** ఆగిరిపల్లి మండల బిజెపి అధ్యక్షులు సంఘ రంగారావు గారు ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ అభియాన్ రెండురోజుల కార్యక్రమం సోమవారం సాయంత్రంతో ముగిసింది. ఈ కార్యక్రమంలో బిజెపి ఏలూరు జిల్లా అధ్యక్షులు శ్రీ చౌటపల్లి విక్రమ్ కిషోర్ గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఏలూరు జిల్లా పార్లమెంట్ కన్వీనర్ కృష్ణ ప్రసాద్ గారు జిల్లా ప్రధాన కార్యదర్శులు నగరపాటి సత్యనారాయణ గారు,కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి దొడ్డా నాగరాజు గారు,మాజీ జిల్లా కోశాధికారి మాటూరి రవికాంత్ గారు, రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ జీ ఆర్కే రంగారావు గారు ఒబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మాగంటి వాసు గారు,ూాజూ అధ్యక్షులుూాం రామచంద్ర రావు గారు(ఎర్రబాబు),కోవలి బాబురావు గారు వివిధ కాలాంశాలను సవివరంగా వివరించారు.పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు శివరాజు వసుంధరాదేవి గారు,క్రియాశీలక సభ్యులు,పట్టణ కార్యవర్గం అగ్రిపెల్లి మండల బిజెపి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ క్యాంప్ ఆఫీస్ పై దాడి హేయమైన చర్య

**బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కరీంనగర్ ఎంపీ శ్రీ బోయినపల్లి వినోద్ కుమార్ ;**



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా/ ఏప్రిల్ 4 ,(చట్టం బ్యూరో) :** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు దాడి చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం కల్పించినట్లే. ఇలాంటి చర్యలను ఎవరూ సమ్మతించరు.. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాను.

**అధికార అహంకారంతో ఇలాంటి దాడులకు పాల్పడటం దుర్మార్గం.**

ప్రజలకు మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది. హామీల నుండి ప్రజల దృష్టిని మరల్చేందుకు దౌర్జన్యాలు, దాడులకు పాల్పడుతున్న కాంగ్రెస్. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు సరికాదు. దాడులకు పాల్పడిన వారిపై వెంటనే కాంగ్రెస్ పార్టీ చర్యలు తీసుకోవాలి.

## బెజ్జంకి మండల వార్డు సభ్యుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు గా పులి శ్రీకాంత్ గౌడ్ నియామకం



ఉమ్మడి కరీంనగర్ జిల్లా / ఏప్రిల్ 4 ,(చట్టం బ్యూరో) : తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల సంక్షేమ సంఘం బెజ్జంకి మండల అధ్యక్షులు గా పులి శ్రీకాంత్ గౌడ్ ని నియమిస్తూ బెజ్జంకి మండల కేంద్రం లో తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేసి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ వార్డు సభ్యుల సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం పనిచేయాలని తెలిపారు. తమ నియామకానికి కృషిచేసిన రాష్ట్ర అధ్యక్షులు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ఎలుక శ్రీశైలం యాదవ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు వార్డు సభ్యులు పాల్గొన్నారు .

## అయితుపల్లి గ్రామంలో కేంద్రం రెండు లో పౌష్టికాహార పదార్థాలు పంపిణీ.



**పెగడపల్లి, ఏప్రిల్ 04( చట్టం న్యూస్ ) :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల పరిధిలోని అయితుపల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రం రెండు లో పిల్లలకు పౌష్టిక ఆహార పదార్థాలు కోడిగుడ్లు, బాలామృతాము పంపిణి చేయడం జరిగింది . ఈ కార్యక్రమం ద్వారా గ్రామ సమాజం ఆరోగ్యం పై ఉన్న చైతన్యం స్పష్టమవుతుంది పిల్లల శారీరక మానసిక అభివృద్ధి కి ఇది ఎంతో ఉపయోగకరం పిల్లల తల్లిదండ్రులు పాల్గొనడం వాళ్ళ పౌష్టికహర ప్రాముఖ్యత పై అవగాహనా పెరుగుతుంది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేకల అంజమ్మ -మల్లయ్య, ఉప సర్పంచ్ గోలి సంజీవరెడ్డి, టీచర్ అంజమ్మ, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలి

- అదనపు కలెక్టర్ గడ్డం నగేష్
- ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల బాధ్యులతో ఐడీఓసీలో సమావేశం



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / ఏప్రిల్ 4,( చట్టం బ్యూరో ) :** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వసతులను కల్పించాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. యాసంగి సీజన్ సందర్భంగా జిల్లా లోని 22 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆద్వర్యంలో 93 వడ్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనుండగా, సంఘాల కార్యదర్శులు, సెంటర్ల ఇంచార్జిలు, ట్యాబ్ ఆపరేటర్లతో కొనుగోలుపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం అదనపు కలెక్టర్ శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్నీ రకాల మౌళిక సదుపాయాలను కల్పించాలని, కొనుగోలు కు సంబంధించిన పరికరాలను సమకూర్చుకోవాలని, నిబంధనల ప్రకారం దాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. ఈ నెల మొదటి వారంలో కేంద్రాలు ప్రారంభించాలని, అవసరమైన గన్ని బ్యాగ్స్ సమకూర్చాలని, కేటాయించిన రైస్ మిల్లులకు ధాన్యం తరలించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోళ్లు చేయాలని సూచించారు. శిక్షణలో జిల్లా సహకార అధికారి రామకృష్ణ, జిల్లా పౌర సరఫరాల అధికారి బుచ్చిబాబు, జిల్లా మేనేజర్ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం సింహాచలం

- సింహగిరిపై 'అప్పన్న' అల్లరి.. భక్తుల మధ్య 'ఉంగరాల వేట' వినోదం!
- సింహగిరిపై వైభవంగా 'అంగుళీయక అన్వేషణ' ఉత్సవం
- "అప్పన్న ఉంగరం పోయింది"... భక్తుల్లో ఉత్కంఠ రేపిన వినోదోత్సవం
- బందీల విచారణతో అలరించిన సంప్రదాయ ఉత్సవం -- చివరకు పట్టు పీతాంబరాల్లో లభించిన ఉంగరం.
- ఈవో జె. వెంకట్రావు ఆధ్వర్యంలో వైభవంగా జరిగిన 'అంగుళీయక అన్వేషణ'



**సింహాచలం, ఏప్రిల్ 3, 2026:** ప్రఖ్యాత పుణ్యక్షేత్రం సింహగిరిపై వెలసిన శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి వారి వార్షిక కళ్యాణోత్సవాల్లో భాగంగా, నేడు అత్యంత ఆసక్తికరమైన 'అంగుళీయక అన్వేషణ' (ఉంగరాల వేట) ఉత్సవం అత్యంత వైభవంగా జరిగింది. భక్తికి వినోదాన్ని జోడించి, స్వామివారి లీలలను కళ్లకు కట్టేలా నిర్వహించిన ఈ ఘట్టం భక్తజనులను మంత్రముగ్ధులను చేసింది.

కళ్యాణ సమయంలో అమ్మవారికి అత్యంత ప్రీతిపాత్రమైన బంగారు ఉంగరం కనిపించకుండా పోయిందనే నెపంతో ఈ సరదా ఉత్సవాన్ని నిర్వహించడం ఇక్కడి అనాదిగా వస్తున్న ఆచారం. అమ్మవారి ఆగ్రహంతో ఉంగరం లేకుండా ఆలయంలోకి ప్రవేశం లేదని అమ్మవారు తలుపులు మూసివేయడంతో, స్వామివారు మహారాజా అలంకారంలో తన పరివారంతో కలిసి గ్రామ వీధుల్లో అన్వేషణకు బయలుదేరారు.

ఈ అన్వేషణలో భాగంగా స్వయంగా ఆలయ ఈవో జె. వెంకట్రావు దంపతులతో పాటు, సహాయ ఈఓలు, పోలీసులు, పాత్రికేయులు మరియు పలువురు భక్తులను స్వామివారి పరివారం బందీలుగా పట్టుకోవడంవారిని ఉత్కంఠభరిత విచారణచేయడం విశేషం. ఉంగరం ఎక్కడుందో చెప్పాలంటూ వారిని విచారించిన తీరు భక్తులకు కనువిందు చేసింది.?

ఎక్కడ వెతికినా దొరకని ఉంగరం, చివరకు స్వామివారి పట్టు పీతాంబరాల్లోనే లభించడంతో ఉత్కంఠ వీడి భక్తులందరూ హర్షధ్వానాలు చేశారు.

ఈ ఉత్సవమంతటినీ దేవస్థానం కార్యనిర్వహణాధికారి జె. వెంకట్రావు అత్యంత ప్రణాళికాబద్ధంగా, శాస్త్రోక్తంగా నిర్వహించారు. కేవలం పరిపాలనకే పరిమితం కాకుండా, సంప్రదాయ ఉత్సవంలో స్వయంగా బందీగా పాల్గొని భక్తులలో భక్తి భావాన్ని, ఉత్సాహాన్ని నింపారు. ఆయన సారథ్యంలో ఆలయ సిబ్బంది మరియు అర్చక బృందం ఈ వినోదోత్సవాన్ని రసవత్తరంగా తీర్చిదిద్దారు.

"ఇది కేవలం ఉత్సవం మాత్రమే కాదు, భక్తజనులకు స్వామి వారి లీలలను గుర్తుచేసే అద్భుత ఘట్టం. లోక రక్షకుడు తన భక్తులతో కలిసి ఆడే ఈ లీలలు అందరికీ పునీత అనుభూతిని ఇస్తాయి."

స్థానాచార్యులు టి.పి. రాజగోపాల్ గారి పర్యవేక్షణలో, ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, కరి సీతారామాచార్యులు ఈ కార్యక్రమాన్ని నడిపించారు. ఏఈఓలు తిరుమలేశ్వరరావు, వి. రమణమూర్తి, పర్యవేక్షణ అధికారి బి. సత్య శ్రీనివాస్, మాజీ ట్రస్ట్ బోర్డు సభ్యులు గంట్ల శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు.

అనంతరం స్వామి, అమ్మవార్ల మధ్య జరిగిన సంవాద సేవతో అన్వేషణ ఉత్సవం మంగళప్రదంగా ముగిసింది. వేలాదిగా తరలివచ్చిన భక్తులు సింహగిరిపై సాగిన ఈ అద్భుత దృశ్యాన్ని దర్శించుకుని భక్తి పారవశ్యంలో మునిగితేలారు.

ఈ సందర్భంగా ఈఓ వెంకట్రావు దంపతులు, సహాయ ఈఓలు, అధికారులు, దాతలు, నూతన వధూవరులు, పాత్రికేయులు, పోలీసు సిబ్బందిని బందీలుగా చేసిన తీరు భక్తులకు కనువిందు -- పునీత అనుభూతి కలిగించింది.

భారీగా తరలివచ్చిన భక్తులు ఈ వినూత్న అన్వేషణ ఉత్సవాన్ని దర్శించుకుని భక్తి, ఆనందాలతో పునీతులయ్యారు. సింహగిరిపై నిర్వహించిన ఈ వినోదోత్సవం అందరినీ ఆనందపజేసింది.

# డివిజన్ కేంద్రం వేములవాడలో ఈ సేవ కేంద్రం ఏర్పాటు చేయాలి

**మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజల శ్రీధర్ డిమాండ్**



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / ఏప్రిల్ 4,( చట్టం బ్యూరో) :** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం, డివిజన్ కేంద్రంగా ఏర్పాటు అయినప్పటికీ ఇప్పటికీ ఈ ప్రాంత వాసులకు అనగా చందుర్తి, రుద్రంగి, వేములవాడ, వేములవాడ రూరల్,అలాగే బోయిన్పల్లి మండలం ప్రాంత వాసులకు వేములవాడ కేంద్రంగా ఈ సేవ కేంద్రం లేకపోవడం వల్ల ఇక్కడున్న ప్రాంత ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతూ, ప్రైవేటు మీసేవ కేంద్రాల నిర్వాహకులు మీసేవ చార్జీలు నియంత్రణ లేకపోవడం వల్ల ఇష్టానుసారంగా వినియోగదారుల మీద అడ్డగోలు వసూలు చేస్తూ భారం మోపుతున్నారు. ప్రతి ఆన్లైన్ పనికి సుదూర ప్రాంతమైన సిరిసిల్లకు పోవలసిన పరిస్థితి ఈ ప్రాంత వాసులకు ఏర్పడుతుంది. ఇప్పుడున్న పరిస్థితులలో అనేక సేవలు ఆన్లైన్ ద్వారానే కొనసాగుతున్న సందర్భంలో యుద్ధ ప్రాతిపదికన వేములవాడ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేయాలని రత్నంపేట వేదికగా పత్రిక ముఖంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం అధికార యంత్రాంగానికి సిపిఎం పార్టీ పక్షాన మరియు ఈ ప్రాంత వాసుల పక్షాన ఈ సేవ కేంద్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్, పార్టీ నాయకులు కుడుకల గిరిబాబు, గ్రామస్తులు గడ్డి శ్రీకాంత్,రామంచ ప్రభాకర్, మార రమేష్, పాల్గొన్నారు.

# సమీక్ష సమావేశం..!



**కర్నూలు, చట్టం న్యూస్ (4 ఏప్రిల్2026):** జాతీయ, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి శనివారం నాడు జిల్లా న్యాయ సేవా సదన్ నందు కర్నూలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కామేశ్వర ప్రసాద్ తో ప్రజలలో ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించేలా గ్రామాలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడంపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఏప్రిల్ 7వ తేదీ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కర్నూల్ నందు గల విలేజ్ అర్బన్ సెంటర్లలో ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే కీలక సమస్యలపై ప్రచారం చేయాలని కోరారు. అలాగే ప్రజల్లో ఆరోగ్య సమస్యలపై అవగాహన పెంపొందించే చర్యలు చేపట్టాలని కోరారు. వైద్య సదుపాయం అందుబాటులో లేని గ్రామాలలో మెడికల్ క్యాంపులను నిర్వహించి ప్రజలకు వైద్య పరీక్షలు చేసేలా కృషి చేయాలని తెలిపారు. ఈ సదస్సులో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కామేశ్వర ప్రసాద్ మరియు వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# చలో బయ్యారం...

- ఈనెల 5వ తేదీన భారత కార్మిక సంఘాల సమాఖ్య( ఐఎఫ్టియు) మహబూబాబాద్ జిల్లా జనరల్ కౌన్సిల్ని జయప్రదం చేయండి...
- ఐఎఫ్టియు జిల్లా నాయకుడు కామ్రేడ్ హెచ్.యాకయ్య.



**మహబూబాబాద్ జిల్లా తొర్రూర్,ఏప్రిల్ 4 (చట్టం న్యూస్) :** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ డివిజన్ కేంద్రంలో శనివారం ఐ ఎఫ్ టి యు జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయాలని కరపత్రాన్ని ఆవిష్కరించటం జరిగింది. ఈ సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా నాయకుడు కామ్రేడ్ హెచ్.యాకయ్య మాట్లాడుతూ... ఈనెల ఐదవ తేదీన బయ్యారం మండల కేంద్రంలో విజయలక్ష్మి టెక్స్టైల్ ఫ్యాక్టరీ అమరవీరుల ప్రాంగణంలో జరిగే ఐ ఎఫ్ టి యు జిల్లా జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయుటకు హమాలీ మోటార్, ఆటో, క్వారీ, గ్రామపంచాయతీ, బ్రిక్స్, ఆశా వర్కర్స్, అంగన్వాడి వర్కర్స్, భవన నిర్మాణ, మున్సిపల్, ఆర్టిసి, తదితర సమస్త రంగాల కార్మికులు హాజరై జయప్రదం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. మహబూబాబాద్ జిల్లాలో ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించి కార్మిక వర్గానికి ఎన్నో విజయాలను సాధించి పెట్టింది. ప్రస్తుతం భారతదేశంలో కార్మిక వర్గం పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోర్టులను ఆమోదించడం ద్వారా దేశంలోని అనేక మంది కార్మికులు తన ఫ్యాక్టరీలు, తన పని ప్రదేశాల నుండి తొలగించబడతారు. వీరికి ఉద్యోగ భద్రత అనేది లేకుండా పోతుంద ని యాకయ్య అన్నారు. అదీ గాక ప్రస్తుతం ఉన్న పనిగంటలను రద్దుచేసి ఎక్కువ పని గంటలు చేసే విధంగా చట్టానికి మరొక రూపకల్పన చేసే పనిలో కేంద్ర ప్రభుత్వం ఉన్నది.

తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటుతున్నప్పటికీ వారు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా 2026- 27 బడ్జెట్లో అంకెల గారడీతో కార్మిక వర్గాన్ని మోసం చేస్తున్నది. జిల్లాలో కామ్రేడ్ ముక్తార్ పాష గారి నాయకత్వంలో అసంఘటిత, సంఘటిత కార్మికుల పక్షాన మన సంఘం ఎన్నో పోరాటాలు చేసింది. గత 40 సంవత్సరాల క్రితం పెంకు కార్మికుల్లో యూనియన్ నిర్మాణం చేసి, వేతనాలు, పిఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యుటీ, సెలవులు, చట్టపరమైన సౌకర్యాలను సాధించి పెట్టడం జరిగిందని యాకయ్య అన్నారు. ఐఎఫ్టియు మహబూబాద్ జిల్లాలో మంచి గుర్తింపు ఉన్న బలమైన సంఘం అని కామ్రేడ్ అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో బొడ్డుపల్లి వెంకన్న, దూరు ఉపేందర్, గుగులోతు రమేష్ ,దూరు చరణ్, మంగళంపల్లి ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# జేసీజేకి ఎంపిక..!



**కర్నూల్, మెట్రో ఉదయం (4 ఏప్రిల్ 2026):** కర్నూల్ జిల్లా న్యాయవాదుల సంఘం సభ్యులు మహమ్మద్ ఆజం జెసిజే కి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు శ్రీనివాసులు, షుజావుద్దీన్ అహ్మద్ శేషయ్య, గంగా అనసూయ, శ్వేతబిందు, అర్షియ, సయ్యద్ ఖుద్రతుల్లా ఖాద్రీ, మహమ్మద్ రఫీ, రసూల్ ఖాన్, ఇమ్రాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ నాయుడును వెంటనే సస్పెండ్ చేయాలి

**వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి**



**నార్పల ఏప్రిల్ 4, (చట్టం) న్యూస్ :** బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని వెంకటరమణ స్వామి ఆలయంలో వైస్సార్సీపీ నేతలతో కలసి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్సార్సీపీ సీనియర్ నేత రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ... భక్తుల మనోభావాలను గౌరవిస్తూ టీటీడీ ప్రతిష్టను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.లైంగిక ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి చైర్మన్గా కొనసాగితే దేవస్థానం ప్రతిష్ట దెబ్బతింటుందని, భక్తుల్లో అనుమానాలు తలెత్తే అవకాశముందని పేర్కొన్నారు. అందుకే వెంటనే చర్యలు తీసుకుని పారదర్శకంగా విచారణ జరిపించాలని కోరారు. అదేవిధంగా లైంగిక ఆరోపణలు ఎదుర్కొంటున్న టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు వెంటనే పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్ జిల్లా పరిషత్ వైస్ చైర్పర్సన్ వేదాంతం నాగరత్నమ్మ గారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నార్పలమండల కన్వీనర్ ఖాదర్ వలీ ఖాన్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ప్రభుదాస్ బుక్కరాయసముద్రం జడ్పీటిసి నీలం భాస్కర్ సింగనమల మండల కన్వీనర్ పరంధామ రెడ్డి మరియు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు



# దొడ్డి కొమురయ్య ఆశయ సాధనలో ముందుకు సాగుదాం

**సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెభోయిన శ్రీనివాస్**



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఎప్రిల్ 03,(చట్టం న్యూస్) :** దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా శుక్రవారం సిపిఐ గార్ల మండల సమితి ఆధ్వర్యంలో వారి చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెభోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ భూమి కోసం.. భూక్తి కోసం..బానిస బంధనాల నుంచి విముక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం నడుం బిగించి తెలంగాణ సాయుధ పోరాటంలో వీరమరణం పొందిన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని అన్నారు. నైజాం దేశ్ముఖ్ల కుట్రలతో చిందిన కొమురయ్య రక్తంతో తెలంగాణ రక్తసిక్తమైందని అన్నారు. బాంచెన్ దొర కాల్మొక్తా అంటూ దొర పెత్తనం లో నలిగిన వాళ్ల ను బందూకులు చెత బట్టి పోరాడే దిశగా నడిపించిన ధీరుడు దొడ్డి కొమురయ్య. ఈ ప్రాంతం నుంచి ఊపిరి ఊదారు. బానిస సంకెళ్ళతో విసిగివేసారిన జనం తిరగబడ్డ చరిత్ర ఎంతో మంది తమ ప్రాణాలను లెక్కచేయకుండా పోరాడిన త్యాగ చరిత్ర దొడ్డి కొమురయ్య.ప్రపంచంలోని పీడిత ప్రజల్లో ఉద్యమస్పూర్తిని రగిల్చింది.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి రాగం రమేష్, దూపాటి జనార్దన్,కట్టెభోయిన భిక్షమయ్య,పొన్నం వెంకటేష్వర్లు,దారావత్ వీరన్న,రాగం నాగేశ్వరరావు,కట్టెభోయిన పిచ్చయ్య,మాగం రంగయ్య,కట్టెభోయిన శ్రీనివాస్, పొన్నం ఉపెందర్,చౌకాల భిక్షం,దొడ్ల రాంబాబు,ఇరుగు నాగరాజు,సంఘం వినోద్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగినిపై అత్యాచారం ఘటన

## తోణ చర్యలకు ఆదేశించిన మహిళా కమిషన్

**అమరావతి,ఏప్రిల్4 :** పల్నాడు జిల్లా మాచర్లలో ప్రభుత్వ ఉద్యోగినిపై అత్యాచారం ఘటన తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. ఈ అమానుష ఘటనపై ఏపీ మహిళా కమిషన్ సీరియస్ అయ్యింది. నిందితుడిని తక్షణమే అరెస్టు చేయాలని, బాధిత మహిళను ఆదుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు బాధితురాలిని కమిషన్ చైర్పర్సన్ రాయపాటి శైలజ ఫోన్లో పరామర్శించారు. ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. మహిళా కమిషన్, ఏపీ ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. నిందితుడిని తక్షణమే అరెస్టు చేయాలని పోలీసు అధికారులను మహిళా కమిషన్ చైర్పర్సన్ రాయపాటి శైలజ ఆదేశించారు. ఈ విషయంలో కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా మహిళల భద్రతపై రాజీ పడే ప్రసక్తే లేదని కామాంధులకు హెచ్చరికలు జారీ చేశారు. ఆడవారి జోలికొస్తే ఎంతటి వారైనా ఉపేక్షించమని స్పష్టం చేశారు. మహిళల రక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చైర్పర్సన్ వ్యాఖ్యానించారు. బాధితురాలికి అన్ని విధాలా సహాయం అందించాలని సూచించారు. ప్రస్తుతం గుంటూరు జీజీహెచ్లో బాధిత మహిళ చికిత్స పొందుతున్నారు. కాగా, ఏప్రిల్ 2న సాయంత్రం 4గంటల ప్రాంతంలో పల్నాడు జిల్లా మాచర్లలో నివాసం ఉంటున్న ఓ ప్రభుత్వ ఉద్యోగిని ఇంటికి వెళ్లాడు నిందితుడు. మంచి నీళ్ల నెపంతో తలుపు తప్పి అనంతరం బలవంతంగా ఇంట్లోకి ప్రవేశించాడు. సదరు మహిళ నోట్లో బట్టలు కుక్కి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆమెను కత్తితో గాయపరిచి మర్మాంగాలపైనా రాడ్డుతో దాడి చేశాడు. తీవ్ర రక్తస్రావంతో బాధితురాలు ఆస్పత్రిలో చేరింది. ప్రస్తుతం ఆమె పరిస్థితి నిలకడగా ఉన్నట్లు తెలుస్తోంది.

# కాంగ్రెస్‌కు కౌంట్‌డౌన్ మొదలు: కెటిఆర్

**హైదరాబాద్,ఏప్రిల్4 :** క్యాతనపల్లి, ఇబ్రహీంపట్నం పీఠాలు బీఆర్ఎస్ కైవసం కావడం హర్షణీయమని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. అధికార కాంగ్రెస్ ఎన్ని అరాచకాలు చేసినా ఆ స్థానాలను బీఆర్ఎస్ దక్కించుకుందన్నారు. అణచివేత, అప్రజాస్వామిక చర్యలకు రాష్ట్రంలో తావులేదని ఈ తీర్పు స్పష్టం చేసింది. కాంగ్రెస్కు ప్రజాక్షేత్రంలో కౌంట్డౌన్ మొదలైందని ఈ ఫలితాలు చెప్పాయి. మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్లుగా ఎన్నికైన వారికి శు భాకాంక్షలు' అంటూ ఎక్స్లో పోస్టు చేశారు.

# పాత కక్షలతో హత్య

**నాగర్ కర్నూల్,ఏప్రిల్4 :** పాత కక్షలు ఓ వ్యక్తి ప్రాణాలు తీశాయి. కారులో ప్రయాణిస్తున్న వ్యక్తిని ప్రత్యర్థులు టిప్పర్తో ఢీకొట్టి హతమార్చారు. ఈ ఘటన నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. భూతగాదాల విషయంలో పాత లక్షలుండటంతో మహేష్ అనే వ్యక్తిని కారులో ప్రయాణిస్తుండగా.. ప్రత్యర్థులు టిప్పర్ ఢీ కొట్టారు. అనంతరం ఈ ఘటనను రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించేందుకు యత్నించారు. భూ తగాదాలకు సంబంధించి అడ్డు వస్తున్నాడని మహేశ్ను ప్రత్యర్థులు దాడి చేసి చంపినట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# టిటిడి ఛైర్మన్‌గా బిఆర్ నాయుడిని తొలగించాలి

**ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో కరుణాకర్‌రెడ్డి, రోజా ప్రత్యేక పూజలు**

**తిరుపతి,ఏప్రిల్4 :** టీటీడీ ఛైర్మన్ నుంచి బీఆర్ నాయుడిని తొలగించాలని వైఎస్సార్సీపీ నేత, టీటీడీ మాజీ ఛైర్మన్ కరుణాకర్రెడ్డి డిమాండ్ చేశారు. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడిను తొలగించాలంటూ నిరసన చేపట్టారు. అప్పలాయగుంట ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో కరుణాకర్రెడ్డి, మాజీ మంత్రి ఆర్కే రోజా ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీఆర్ నాయుడు వచ్చాక అనేక వివాదాలు, అపశ్రుతులు జరిగాయని.. తిరుమల ప్రతిష్టకు భంగం కలిగేలా బీఆర్ నాయుడు వ్యవహరించారన్న భూమన.. బీఆర్ నాయుడిని తొలగించకపోతే మరింత ఉధృతంగా నిరసనలు చేస్తామని హెచ్చరించారు. ఆర్కే రోజా మాట్లాడుతూ.. బీఆర్ నాయుడిని టీటీడీ ఛైర్మన్గా కొనసాగించడం చంద్రబాబు చేతగానితనం అంటూ మండిపడ్డారు. లడ్డూ గురించి చంద్రబాబు పచ్చి అబద్దాలు మాట్లాడారని దుయ్యబట్టారు. మహిళను 30 ఏళ్లుగా బీఆర్ నాయుడు చిత్రహింసలకు గురిచేశాడు. సీఎం చంద్రబాబు, నారా లోకేష్ వ్యక్తిగత విషయాలు బీఅర్ నాయుడు బయటపెడతారని భయపడుతున్నారా అని నిలదీసారు.

95814 19999
చట్టం సాహితీ లోకం

## ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధాని అమరావతి




(గాలిపటాలు లఘు రూప ప్రక్రియలో..)

1. ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధాని అమరావతి/
ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్ష ఫలించిన వేళ/
లోక్ సభ రాజ్యసభలలో ఆమోదించిన ఆనంద శుభవేళ/
జన హృదయాల్లో ఆనందం వసంతంలా కురిసింది/
అమరావతి శాశ్వత రాజధాని శాశ్వతంగా మనస్సులో ఆనందరాగం పలికిన రోజు/

2. అమరావతి ఆంధ్రుల ఆత్మగౌరవం/
కృష్ణా తీరాన వికసించిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశల ఆకాంక్ష ల రాజధాని/
కాలం చెక్కిన అపురూప రాజధాని అమరావతి/
ప్రధాని నరేంద్ర మోడీ అండతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో/
చిగురించిన అపురూప చారిత్రిక శాశ్వత అమరావతి రాజధాని/

3. అమరావతి అంటే ఒక నగరం కాదు/
చరిత్ర సాంస్కృతి ధర్మం ఆశల సమ్మేళనం/
గత వైభవానికి గుర్తు
భవిష్యత్తు ఆశలకు ప్రారంభ వేదిక/
అమరావతి అంటే నేల కాదు ఆంధ్రుల హృదయాలలో వెలిగే వసంతం కొత్త దీపం/

4. 29 గ్రామాల రైతుల త్యాగాల పునాదులపై నిర్మించబడు తున్న నవ్యాంధ్ర భవిష్యత్తు అమరావతి/
భావితరాల ఉజ్వల భవిష్యత్తు కోసం 33 వేల ఎకరాలు అమరావతికి ధారపోసిన రైతుల హృదయాలు ఆనందంతో చిగురించిన రోజు ఈరోజు/
రైతుల మహిళల పోరాట శక్తి వృధా కాలేదు/

(2..4..2026 న ఆంధ్ర ప్రదేశ్ రాజధానిగా అమరావతి శాశ్వత రాజధానిగా లోక్ సభ రాజ్యసభలలో ఆమోదించిన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను అభినందిస్తూ ఆనందంగా రచించిన కవిత...)

నడక కవి, అక్షర ప్రవీణ
నల్లా నరసింహమూర్తి
సీనియర్ తెలుగు లెక్చరర్
శ్రీ శ్రీ కళావేదిక జిల్లా అధ్యక్షులు
కురసాల వారి వీధి అమలాపురం
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా
9247577501



95814 19999
చట్టం సాహితీ లోకం

## పునరుత్థాన ప్రభువు..!



కల్వరి గిరిపై కరుణామయుడు
శిలువ వేయబడి...రక్తధారలతో
లోక పాపాలను కడిగివేయగా...!

మౌనమై నిలిచిన
ఆకాశం సాక్షిగా...మరణం చీకటిలో
మానవ ఆశలు మసకబారగా..!

సమాధి గర్భంలో
నిద్రించనివాడు...మూడవ దినాన
మృత్యుంజయుడై లేచినవాడు...!

మరణపు ముళ్లను విరిచి
రాక్షసత్వంతో రగిలే గుండెల్లో
రక్షణ జ్యోతిని వెలిగించినవాడు..!

"పాపుల కోసం ప్రాణాలర్పించిన
"ప్రేమ స్వరూపుడు ఆ ప్రభువే..!

"నేనే లోకానికి వెలుగు" అంటూ
"చీకట్లను చెదరగొట్టినవాడు...!
"నేనే మంచి గొర్రెల కాపరినంటూ
"శాంతి మార్గం చూపినవాడు...!

"దూషించే శత్రువులను
"ద్వేషించకు ప్రేమించమని...
శాంతిగీతం ఆలపించినవాడు...
పగా ప్రతీకారాలను దూరం చేసి...
మనుషుల హృదయాలలో ప్రేమ జాలి
దయాదాక్షిణ్యపు విత్తనాల్ని నాటినవాడు!

"ఎదుటివాని కంటిలో
"నలుసును తొలగించే ముందు
"నీ కంటిలోని దూలాన్ని తొలిగించుకో...!
"తరతరాలకు తరగని ఆస్తులను
"ఆర్జించి గర్వంతో విర్రవీగే ధనవంతుడు
"పరలోక రాజ్యంలో చేరుట కంటే
"సూదిబెజ్జాన ఒంటెదూరుట సులభమని.!

"అడుగుడి
"మీకివ్వబడునని...
"వెదకుడి దొరుకునని...
"తట్టుడి తీయబడునని...!

"పాపం చేయనివారే ముందుగా
"వేశ్య పై రాయిని విసరాలని...
"మీ విశ్వాసమే మిమ్మల్ని రక్షిస్తుందని...
"ఆరోగ్యవంతులకు వైద్యుడక్కర్లేదని..!

"నమ్మిన వానికి
"సమస్తం సాధ్యమని...

"పర్వతాన్ని పెకలించి
"సముద్రంలో విసిరి
వేయుట సులభమని..
"కులమతాలకతీతంగా
సకల మానవాళికి
"సుఖ జీవన సూత్రాలను
ప్రేమను కరుణను క్షమను
త్యాగగుణాన్ని ప్రబోధించిన...!

పరిశుద్ధుడు...
పాపుల రక్షకుడు...
పరమ పావనుడు...
ప్రభువైన ఏసుక్రీస్తు...
పునరుత్థానం పాపులకు పునర్జన్మే..!


ఆయన రక్తాన్ని చిందించి
అందించిన "క్షమా సత్య సందేశం"
ఈ మానవాళికి మరో ఉషోదయమే...!

పోలయ్య కవి
కూకట్లపల్లి
హైదరాబాద్



95814 19999
చట్టం సాహితీ లోకం

## మొల్ల ఘనత!




ఆవెం
రచన

తెలుగులోన వెలువడిన
అద్భుత రస కావ్యము!
కవయిత్రి మొల్ల రాసినట్టి
రామాయణ గ్రంథము!

రామునిపై గాఢభక్తి
అడుగడుగున దర్శనము!
సులభమైన పదములతో
రాయుటామె సొంతము!

అలంకారాలు అద్దకున్నా
భావానికిచ్చె ప్రాధాన్యము!
సీత పాత్ర చిత్రణలో
ఆమె భావం సున్నితము!

ఏ రాజుల ప్రాపునూ
కోరని వనితారత్నము!
స్వయం ప్రతిభతోనే
సాధించెను పాండిత్యము!

సాధారణ గృహంలో పుట్టిన
సాహితీ మణిదీపము!
కుమ్మరి వశంలో వెలిసినా
కవనమందున కీర్తి ఘనము!

పండిత పామరులందరికీ
ద్రాక్షరసము!
మల్లెమనసున్న మొల్లకు
తెలుగు వారి నీరాజనము!

ఈ.వి.వి.ఎస్. వర ప్రసాద్
కవి, తెలుగు ఉపాధ్యాయుడు
తుని. (కాకినాడ జిల్లా)
కలం పేరు : వరశ్రీ
---
---
---
-



95814 19999
చట్టం సాహితీ లోకం

## ప్రేమ..సేవను కోరుతుంది

(Love Demands Service)



ప్రేమ..సేవను కోరుతుంది
ప్రేమ నిరుపమాన సేవకు నిదర్శనం
సేవ ..అనురాగ వర్తనకు ఆదర్శం
ప్రేమైక జీవనమే వసుధైక కుటుంబ లక్ష్యం.

నిజమైన ప్రేమ త్యాగాల మయం
ఫలితం ఆశించని సేవ.. నిరుపమానం.
ప్రేమ , సేవలు మమతల మయం
అనురాగాల వలయం.

ప్రేమ లేని చోట.. స్నేహం
ఉదయించదు. సేవ
ప్రేమకు తొలి బీజం..
మమతలకు అంకురం.

ప్రేమైక జీవనం మంచికి ప్రతి రూపం
సేవ.. ఆహ్లాదకరమైన సమాజానికి
మూలం. ప్రేమ, సేవలు
మానవాళికి ఆధారం..జీవనాధారం.

ప్రేమ..అంతరంగ తరంగం
స్నేహం.. బహిర్గత పవనం
సేవ..సర్వ వ్యాప్త జనితం
సుఖ, సంతోషాల జ్వలితం.

ప్రేమ స్నేహాలు..అనురాగ సరాగాలు
చెలిమి సేవాతత్పరతలు సంతోష సూచికలు
ప్రేమ, సేవలు నిరుపమాన జీవన మాధుర్యాలు
ఆనంద దాయక సమాజ వీచికలు.

విజయకుమార్ గడియా
బెంగుళూరు.

95814 19999
చట్టం సాహితీ లోకం

## రాజకీయాలలో ప్రజలను మభ్యపరిచి. మోసపుచ్చి




భ్రమలలో ముంచేవాడే
రాజకీయాలలో ఉంటాడు

తప్పుడు వాగ్దానాలతో
ఓటర్ ల నమ్మించగలిగితే

నేటి రాజకీయాలలో
ఎక్కువ కాలం ఉండగలడు

మాటలు మూటలు కావాలి
ప్రజలను భ్రాంతిలో ముంచాలి

చేసినా చేయకపోయినా
వాగ్దానాలతో నమ్మించాలి

బూటకపు మాటలు చెప్పాలి
ప్రజలకు ఆశలు కల్పించాలి

అప్పుడే నీకు ఓట్లు రాల్తాయి
విజయంనీవు సాధించగలవు

నిజాయితీతో ఉంటానంటే
రాజకీయాలలో ఉండలేవు

ఎక్కువగా ఆడవారిని
మాటలతో ప్రోలోభ పెట్టాలి

ఉచిత పథకాలు అన్ని
మీ ఆడవాళ్ళకే అనాలి

ఉచిత ప్రయాణంతో పాటు
రోజు ఉచిత భోజనం అనాలి

బ్యాంక్ లోన్లు రద్దు అనాలి
వ్యవసాయానికి లోన్లు
ఇస్తానని నమ్మబలకాలి

అప్పుడే నీవు గెలవ గలవు
గెలిచిన తర్వాత నీ ఇష్టం

వాగ్దానాలపై ఆంక్షలులే లేవు
ఉన్నవి లేనివి అన్నీ చెప్పు

అన్ని ఉచితమని చెప్పు
మగవాళ్లకు సారా యదజల్లు

ఓట్లు అన్ని దొబ్బి సీటుపై
కూర్చోవాలి అదే నీ ధ్యేయం

రచన సొపాటి ప్రభాకర్
తెలుగు తేజం సాహితీరత్నం
కళా రత్నాలు వారి నంది అవార్డు గ్రహీత
హైదరాబాద్

95814 19999
చట్టం సాహితీ లోకం

## నవ్వు ఒక భోగం




నవ్వు నాలుగు విధాల చేటు ఒకప్పటి మాట
నవ్వు అన్ని విధాల ఆరోగ్యం ఈనాటి మాట
నవ్వితే అందం, నవ్విస్తే ఆనందం
నవ్వితే వచ్చు ఉత్సాహం, కలుగు ఉల్లాసం

నవ్వితే మనసారా కలుగు మనస్సుకు శాంతి
నవ్వితే ఆరోగ్యం, నవ్వకపోతే అనారోగ్యం
నవ్వితే దొరుకు ప్రశాంతత
నవ్వాకపోతే కలుగు అశాంతి

నవ్వితే తగ్గు రక్త పోటు, నవ్వక పోతే పెరుగు రక్త పోటు
నవ్వుతూ బ్రతుకు, నవ్వుతూ ఎదుగు
నవ్వుతూ మాట్లాడితే, అవుతారు అందరూ స్నేహితులు
నవ్వు పెంచు ఆత్మ ఆత్మస్థైర్యాన్ని

నవ్వు ప్రేమగా, పొందు అందరి ప్రేమ
నవ్వే అభిమానులకు చిరునామా
నవ్వడం ఒక యోగం, ఒక భోగం,
నవ్వకపోవడం ఒక రోగం
నవ్వడం నేర్చుకో, వర్ధిల్లు కలకాలం ఆనందంతో

తెలికిచెర్ల రాజ కృష్ణ కామేశ్వర రావు
రిటైర్డ్ సాఫ్ట్వేర్ ఇంజనీర్,
భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ,
ఇస్రో, షార్, శ్రీహరికోట
సూళ్లూరుపేట / తిరుపతి జిల్లా



95814 19999
చట్టం సాహితీ లోకం

## బ్రాహ్మీ దత్త వరప్రసాదుడు- శ్రీనాథుడు



1.
పంచ కావ్యములందు నిలిచిన
తెలుగు కవితా సార్వభౌముడు
పెద్ద కోమటిరెడ్డి సభలో
మంత్రి విద్యా శాఖ నడిపెను

2.
జనని భీమాంబ,జనకుడు మా
రయ్య పుత్రుడు భూమిసురుండు
కృతులనేకము వ్రాసి కవిగా
కావ్యలోకపు ఖ్యాతినందెను

3.
చాటువులు, సీసములు హెచ్చుగ
వ్రాసె, శృంగార నైషధంబు,
భీమఖండం, కాశిఖండం
హరవిలాసం అద్భుతాలే

4.
ప్రౌఢరాయల ముత్యపుశాల
యందు కనకాభిషేకమందె
భోజనప్రియుడు ఘనబుధుండు
ఖ్యాతినందిన కవి వరుండు

5.
జక్కన, అనంత, గోపరాజు
వీరి సమకాలికలు ఘనులే
బ్రాహ్మీదత్త వరప్రసాదుడు
మహాకవి శ్రీనాథ మాన్యుడు

6.
కావ్య యుగమున నిలిచె కర్తగ
తెలుగు భాషను నిలిపె శక్తిగ
కవిత జలధికి చక్రవర్తిగ
వెలిగె శ్రీనాథకవి రవిగన్

రచన:
మహేంద్రాడ సింహాచలాచార్య
(టెక్కలి) శ్రీకాకుళం జిల్లా

95814 19999
చట్టం సాహితీ లోకం

## సెల్ ఫోన్ ( చరవాణి)



సెల్ ఫోన్
చిన్న పెద్ద ధనిక పేద
అక్షరాస్యులు నిర్లక్ష్య రాస్యులకు ప్రతి ఒక్కరిని బానిసలు చేసిన మాయజాలం
అరుస్తున్నరు నవ్వుతున్నరు ఏడుస్తున్నరు నవ రసాలను ఒలక బోస్తూ తన లోకం లో తాము విహారిస్తున్నారు
కార్లను బస్సులను స్కూటర్ లను నడుపుతూ సెల్ లో మాట్లాడుతూ ప్రమాదాలకు కారకులవుతున్నారు
ఉదయం లేచినప్పటి నుండి రాత్రి పడుకునే వరకు
నిత్యావసర వస్తువులు బ్యాంకు లావాదేవీలు స్విగ్గి జుమాటో వోలా రాపిడో ఏమి చేయాలన్న సెల్ లేనిదే సమయం గడవదు తీరిక ఉండదు
సెల్ ఫోనే ప్రపంచం
ప్రపంచంలో ఏ మారుమూల ఉన్న మాట్లాడే పరికరం
పాటలు వినడం సినిమాలు చూడటం
ఫోటో లు దిగడం వాట్సాప్ ట్విట్టర్ స్నాప్ షాట్స్ గూగుల్ ఫేస్ బుక్ వీడియో గేమ్స్ ఇంటర్ నెట్
విశ్వమే అరచేతిలో
ఆన్ లైన్ తరగతులకు ఉద్యోగాల కోసం దరఖాస్తులకు కరెంట్ వాటర్ ప్రాపర్టీ ట్యాక్స్ ప్రతి చిన్న చితకా పనులన్నింటికి జ్ఞాపకం వచ్చేది సెల్ ఫోనే
దిన వార పక్ష మాస వార్షిక పత్రికల ఆన్ లైన్
సేవల సదుపాయం
కవులు కళాకారులు రచయితలు అందరికి అరచేతిలో స్వర్గం
మనస్సు లను కలుపుతుంది
కాపురాలు కూల్చుతుంది
చిత్ర విచిత్రమైన
పనులన్నింటికీ కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తుంది
సర్వం సెల్ ఫోన్
సర్వాంతర్యామి సెల్ ఫోనే
సెలే లోకం
సెల్ లేనిదే అంతా శూన్యం
సెల్ తోనే విశ్వం

డాక్టర్. ఎస్. విజయ భాస్కర్,
అధ్యక్షులు,
హైదరాబాద్ ఓల్డ్ సిటీ రైటర్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ (హౌకా), సైదాబాద్,
హైదరాబాద్.

95814 19999

# చట్టం సాహితీ లోకం

అంశం : చిత్ర కవిత

## ప్రేమసాగరం

రెండు కళ్ళు మరి రెండు కళ్ళ మృదువైన మూగబాసల కాంతులు,,,,,
మూగకళ్ళ ఊహలకందని సన్నని మధురమైన రాగం తనివితీరనిది,,,,
గుంభనంగా రెండు హృదయాల లోతుల్లోంచి ఉబికివచ్చే మధురానుభూతి ప్రేమ,,,,,,
కళ్ళల్లో హృదయం పలికే అక్షరాలకందని తీయని బాధ,,,,,
ప్రేమ నిండిన హృదయాల సంవేదనలు రగిలే దాహాగ్ని,,,,,,
కళాత్మక శిల్పాలు జీవం పోసుకుని హృదయాలు నర్తించే ఉప్పొంగే ప్రేమసాగరాలు,,,,,,
కళ్ళు పలికే ప్రేమవేదం అంతరంగం లోలోతుల నుండి వెల్లువల తరంగాలు ఉఛ్వాస నిఛ్వాసలు,,,,,
హృదయం నిండైన మహాసముద్రంలో కెరటాలు కెరటాలుగా తోసుకొచ్చే ప్రేమామృతం సాలోచనలు,,,,,,
వెన్నెలలో తొలియవ్వనం తపియించే అద్భుత ఎల్లోరా శిల్పం ప్రేయసి,,,,,,
ఒకరికై ఒకరు తపియించే స్వప్నాల సుందర పవిత్ర ప్రణయం ప్రేమలూరు హృదయాలు,,,,,,
మైమరిపించే ప్రియతముల మోములు చిరకాలం నిలిచిపోయే ప్రేమాస్వాదనలు,,,,,
ప్రేమల గుబులు గుండెలతో ఆకలి దప్పికలు మరచిన జీవితాలు సొగసు పూవుల మాలలు,,,,,,,
కాటుక కళ్ళతో కబుర్లు చెప్పే ప్రేయసి మూగ ఆరాధనలు మృదువైన భాష్యాలు,,,,,,
కేవలం హృదయాల పెనవేత తనువులు తగిన దూరం,,, దూరం,, దూరం,,, సుదూర తీరాలదాక సుందర స్వప్నం,,,,,,,,

అపరాజిత్
సూర్యాపేట



95814 19999

చట్టం సాహితీ లోకం

## ఆరోగ్య జీవనానికి ప్రతీక.



ప్రభాత సమయాన
దంత దావనం చేసుకున్న వెంటనే
నవ్వు ముఖంతో నా జీవిత భాగస్వామి ఇచ్చే కాఫీ
అమృతం కన్నా అతి మధురం.
తాతయ్య బాగున్నారా అని చిరుమంద హాసంతో
పలకరించే మనుమలు
మాధవుడి కూతురు మాలతి పెండ్లిలో
ఏడు పదుల వయస్సు ఓ లెక్కా అని
రండి తాత మీరే నా హీరో అంటు తనతో స్టెప్పులు వేయించిన మనుమలు

వారి నవ్వుల మధ్య ఏడేండ్ల పిల్లాడిగా మారి
చెంగావి రంగు చీర కట్టుకున్న చిన్నదని పాటకు
మా ఇంటావిడతో కలసి వేసిన స్టెప్ లు ముందు
అక్కినేని ,వాణిశ్రీ బలాదూర్ అన్న మనుమలతో
నవ్వుతూ లోపల ఆనందంగా ఉన్నా సిగ్గుతో
ఏంటిరా అన్న మా ఆవిడతో
పక పక నవ్వుతూ ప్రదీప్, ప్రమీలలు
ఆ నాటి వాణిశ్రీ నీముందో లెక్కా అన్నారు.

నవ్వడం ఒక భోగం
నవ్వించడం ఒక యోగం
నవ్వలేక పోవడం ఒక రోగం అన్నాడు జంధ్యాల

నవ్వు నాలుగు విధాలు చేటన్నారు ఆనాడు
నేడు నవ్వు నలభై విధాల మేలు అన్నారు శాస్త్ర పరిశోధకులు.
పాపాయి నవ్వులు
పండు ముదుసలి బోసి నవ్వులు
ప్రేయసి ప్రియుల సంభాషణల మధ్య ముసి ముసి నవ్వులు
వృద్ధ దంపతులు నాటి జ్ఞాపకాలను తలచుకుని
పిల్లల, మనుమలతో నవ్వులతో చెప్పే సంఘటన లు
ఎన్నని, ఏమని నవ్వండి, నవ్వించండి
నలుగురితో కలసి బ్రతికి ఉన్న
నాలుగు రోజులు ఆరోగ్యంగా ఉండండి.
"నవ్వుతూ బ్రతకాలిరా తమ్ముడు" అని
ఆరోగ్యంగా పరమాత్ముడిచ్చిన
జీవితాన్ని శతమానం భవతి గా గడుపుదాం..!!

ఆచార్య అయ్యలసోమయాజుల ప్రసాద్
(పుష్యమి)
విశాఖపట్నం.

# చట్టం చిత్రం

# 10న విడుదలవుతున్న డెకాయిట్

### ట్రైలర్ విడుదల చేసిన చిత్ర బృందం

అడివి శేష్ హీరోగా రానున్న రొమాంటిక్ యాక్షన్ మూవీ 'డెకాయిట్' షానీల్ డియో దర్శకత్వం వహించిన ఈ సినిమాలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించారు. ఏప్రిల్ 10న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను విడుదల చేశారు. వరుస విజయాలతో బాక్సాఫీస్ వద్ద తనకంటూ ఒక ప్రత్యేక బ్రాండ్‌ను క్రియేట్ చేసుకున్న హీరో అడివి శేష్. తన తదుపరి చిత్రం 'డెకాయిట్' తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. మృణాల్ ఠాకూర్‌తో ఆయన కెమిస్ట్రీ ఈ సినిమాకు మెయిన్ హైలైట్ కానుంది. ఈ చిత్రంతో ఏప్రిల్ 10న విడుదల కాబోతున్న తరుణంలో శేష్ వరుస ప్రమోషన్స్ లో పాల్గొంటున్నారు. ఇందులో భాగంగా ఓ ఇంటర్వ్యూలో తన సినీ ప్రయాణంలోని కీలక విషయాలను పంచుకున్నారు. ముఖ్యంగా తన సినిమాలను నమ్మి పెట్టుబడి పెట్టిన నిర్మాతలకు ఇప్పటివరకు నష్టాలు రాలేదని ఆయన గర్వంగా చెప్పుకొచ్చారు. 'ఇప్పటివరకు నాతో పని చేసిన ప్రొడ్యూసర్స్ అందరూ లాభాలు గడించారు. వాళ్ళు పెట్టిన ప్రతి రూపాయికి న్యాయం జరిగిందని నేను నమ్ముతున్నాను' అని శేష్ పేర్కొన్నారు. కేవలం నటుడిగానే కాకుండా, స్క్రిప్ట్ విషయంలో కూడా శేష్ తీసుకునే జాగ్రత్తలే ఆయన సినిమాల మినిమమ్ గ్యారెంటీ సక్సెస్‌కు కారణమని ఇండస్ట్రీ టాక్. అలాగే తన కెరీర్‌లో మర్చిపోలేని సినిమా గురించి ప్రస్తావిస్తూ.. గూఢచారి నా జీవితాన్ని పూర్తిగా మార్చేసింది. ఆ సినిమా ఇచ్చిన సక్సెస్ వల్లే ఈరోజు నేను ఇలాంటి భారీ ప్రాజెక్టులు చేయగలుగుతున్నాను' అని ఎమోషనల్ అయ్యారు. ఆ సినిమాతో వచ్చిన గుర్తింపు శేష్‌ను కేవలం తెలుగులోనే కాకుండా పాన్ ఇండియా స్థాయిలో ఒక నమ్మకమైన హీరోగా నిలబెట్టిందన్నారు.




# రామాయణం మూలకథ నుంచి తప్పకోరాదు

ఆదిపురుష్ తప్పులను రామాయణలో చేయరాదు ప్రభాస్ కథానాయకుడిగా ఓం రౌత్ దర్శకత్వంలో వచ్చిన 'ఆదిపురుష్' సినిమాపై దేశవ్యాప్తంగా తీవ్ర స్థాయిలో వ్యతిరేకత వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా డైరెక్టర్ నితీష్ తివారీ తెరకెక్కిస్తున్న 'రామాయణ్' టీజర్‌పై దివంగత నటుడు దారసింగ్ కుమారుడు, నటుడు విందు దారసింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఇటీవల విడుదలైన రామ టీజర్‌లో రణ్‌బీర్ కపూర్ శ్రీరాముడి లుక్ అద్భుతంగా ఉందంటూ ప్రశంసించిన ఆయన.. అదే సమయంలో మేకర్స్‌కు ఒక సున్నితమైన హెచ్చరిక చేశాడు. రామాయణం వంటి పవిత్ర కావ్యాన్ని తెరకెక్కించేటప్పుడు మూల కథ నుంచి ఏమాత్రం పక్కకు జరిగినా ప్రేక్షకులు అస్సలు ఒప్పుకోరని ఆయన స్పష్టం చేశాడు. దిగ్గజ నటుడు దారసింగ్.. గతంలో రామానంద్ సాగర్ రూపొందించిన 'రామాయణ్' సీరియల్‌లో హనుమంతుడి పాత్రలో జీవించి ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేశారు. ఆ జ్ఞాపకాలను గుర్తుచేసుకున్న విందు మాట్లాడుతూ.. రామాయణ్ టీజర్ చాలా అద్భుతంగా, ఎంతో అందంగా ఉంది. అయితే ఇక్కడ ఒక కఠినమైన నియమం ఉంది. రామానంద్ సాగర్ గారు తీసిన రామాయణం మనందరి హృదయాల్లో, మనస్సుల్లో బలంగా నాటుకుపోయింది. అది ఒక చరిత్ర, ఎప్పటికీ నెంబర్ వన్. ఇప్పుడు రాబోతున్న సినిమా ఆ స్థాయిని అందుకుంటే మాత్రం రికార్డులను తిరగరాసే సూపర్ హిట్ అవుతుంది. కానీ కథలో అనవసర మార్పులు చేసినా, పాత్రలను మరీ భయంకరంగా అసురుల తరహాలో చూపించినా జనాలు అస్సలు అంగీకరించరు అని విందు పేర్కొన్నాడు. గతంలో వచ్చిన 'ఆదిపురుష్' సినిమాను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ఇప్పటివరకు నేను చూసిన దాన్ని బట్టి తివారీ గారి 'రామాయణ్' చాలా మెరుగ్గా కనిపిస్తోంది. అసలు ఆదిపురుష్‌లో ఏం చూపించారో నాకే అర్థం కాలేదు. ఆ ట్రైలర్ చూసినప్పుడే ఆ సినిమా ఫ్లాప్ అవుతుందని నాకు అర్థమైపోయిందన్నారు.






## దురంధర్ -2 నుంచి 'జైయే సజనా' ఫుల్ వీడియో సాంగ్

బాలీవుడ్ స్టార్ దర్శకుడు ఆదిత్య ధర్ తెరకెక్కించిన బ్లాక్‌బస్టర్ స్పై థ్రిల్లర్ 'ధురంధర్: ది రివెంజ్' నుంచి 'జైయే సజనా' ఫుల్ వీడియో సాంగ్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. సినిమాలో రెహమాన్ డెకాయిట్ మరణానంతరం వచ్చే ఈ ఎమోషనల్ సాంగ్.. ప్రస్తుతం సోషల్ మీడియా వేదికగా విపరీతంగా ట్రెండ్ అవుతోంది. ఈ చిత్రానికి జాతీయ అవార్డు గ్రహీత శాశ్వత్ సచ్‌దేవ్ అద్భుతమైన సంగీతాన్ని అందించగా.. పంజాబీ పాప్ సింగర్ జాస్మిన్ శాండ్లాస్, ప్రముఖ సూఫీ గాయకుడు సతీందర్ సర్తాజ్ కలిసి ఈ పాటను ఎంతో హృద్యంగా ఆలపించారు. ముఖ్యంగా ఈ పాటలో సతీందర్ సర్తాజ్ పాడిన 'సాను సరియాన్ విసర్ గైయాన్ రహ్వాన్, వే కెహ్డే పాసే జైయే సజ్జనా' అనే పంజాబీ లిరిక్స్ ప్రస్తుతం ఇన్‌స్టాగ్రామ్ రీల్స్‌లో తెగ వైరల్ అవుతున్నాయి. మరోవైపు ఈ పాట యూట్యూబ్‌లో తాజాగా టాప్ 2 ట్రెండింగ్‌లో ఉంది.

# రాముడు, పరశురాముడు..రెండూ రణ్‌బీర్ కపూరే

### ద్విపాత్రాభినయం గురించి వెల్లడించిన రణ్‌బీర్

ప్రకటించిన నాటినుంచే అందరి దృష్టిని ఆకర్షిస్తోంది 'రామాయణ'. ఇటీవల దీని టీజర్ విడుదలై మంచి స్పందనను సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ ప్రాజెక్ట్ గురించి రణ్‌బీర్ ఓ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. ఇందులో ఆయన ద్విపాత్రాభినయం చేసినట్లు తెలిపారు. ఇందులో రణ్‌బీర్ శ్రీరాముడితో పాటు పరశురాముడి పాత్రను కూడా పోషిస్తున్నట్లు స్వయంగా వెల్లడించారు. 'శ్రీ మహావిష్ణువు ఆరో అవతారం పరశురాముడు. ఈ సినిమాలో శ్రీరాముడితో పాటు పరశురాముడిగా కూడా నటించే అవకాశం రావడం నిజంగా నా అదృష్టంగా భావిస్తున్నా. ఇలాంటి సినిమాల్లో నటించేటప్పుడు బాడీ లాంగ్వేజ్ మాత్రమే కాదు.. ఆ పాత్రల వెనక ఉన్న ఆధ్యాత్మికతను, భావోద్వేగాలను లోతుగా అర్థం చేసుకోవడం ముఖ్యం. 'రామాయణ' చిత్రీకరణకు ముందు ఏడాది పాటు ఆ పాత్రల గురించి బాగా తెలుసుకున్నానని రణ్‌బీర్ తెలిపారు.ప్రస్తుతం 'రామాయణ'కు సంబంధించిన మరో వార్త కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సినిమా కోసం ఓ ఓటీటీ సంస్థ భారీ డీల్‌కు ముందుకు వచ్చిందిట. కానీ, నిర్మాత నమిత్ మల్హోత్రా ఆ డీల్‌ను తిరస్కరించినట్లు తెలుస్తోంది. రెండు భాగాలకు కలిపి ఓటీటీ సంస్థ రూ.1000 కోట్లకు అడగ్గా.. ఆయన దాన్ని తిరస్కరించారట. ఈ డిజిటల్ హక్కుల విషయంలో ఆయన 'ధురంధర్' చిత్రబృందం వ్యూహాన్ని అనుసరించాలని చూస్తున్నట్లు బాలీవుడ్ మీడియా పేర్కొంది. మొదట పార్ట్ వన్‌తో డీల్ కుదుర్చుకుని అది విడుదలైన తర్వాత దానికి వచ్చిన స్పందనను బట్టి రెండో భాగానికి ఒప్పందం కుదుర్చుకోవచ్చని నిర్మాత భావిస్తున్నట్లు సమాచారం. రూ.4000 కోట్లతో అత్యంత భారీ బ్జడెట్‌తో ఈ ప్రాజెక్ట్ రానుంది. ఇప్పటికే మొదటి భాగం చిత్రీకరణ పూర్తయింది. ప్రస్తుతం దాని వీఎఫ్ఎక్స్ పనులు జరుగుతున్నాయి. రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్ , సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీదేవోల్ నటిస్తున్నారు. కైకేయిగా లారాదత్తా, శూర్పణఖగా రకుల్‌ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు తెలుస్తోంది. మొదటి పార్ట్ ఈ ఏడాది దీపావళికి, రెండోది 2027 దీపావళికి విడుదల కానున్నాయి. తాజాగా ఈ సినిమా రన్‌టైంకి సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది. ఇటీవల అమెరికాలోని లాస్ ఏంజిల్స్‌లో హాలీవుడ్ మీడియాతో 'రామాయణ్' సినిమా విశేషాలను పంచుకుంటున్న సమయంలో.. రణ్‌బీర్ కపూర్ అతడికి తెలియకుండానే సినిమా రన్‌టైం గురించి నోరు జారడు. ఈ సినిమా గురించి రణ్‌బీర్ మాట్లాడుతూ.. దాదాపు 6 గంటల ఎపిక్ విజువల్స్‌తో ఈ సినిమా రాబోతుంది. రామాయణం అనేది ఒక మహా కావ్యం. దీనిని ఏమాత్రం కుదించకుండా, ప్రతి కీలక ఘట్టాన్ని అద్భుతంగా వెండితెరపై ఆవిష్కరించేందుకే మేకర్స్ ప్లాన్ చేస్తున్నారని రణ్‌బీర్ తెలిపాడు.






# చట్టం స్పోర్ట్స్



# ఢిల్లీ చేతిలో ముంబై చెత్తు !

**6 వికెట్ల తేడాతో ముంబైపై గెలుపు**

**వరుసగా రెండో మ్యాచ్‌లోనూ విజయం**

ఢిల్లీ జట్టును సమీర్ రిజ్వీ మరోసారి ఆదుకున్నాడు. మొదటి మ్యాచ్‌లో లక్నోతో జరిగిన మ్యాచ్‌లో 70 పరుగులు చేసి అజయంగా నిలిచి జట్టును గెలిపించిన రిజ్వీ.. ముంబైతో జరిగిన మ్యాచ్‌లో ఏకంగా 90 (7 ఫోర్లు, 7 సిక్సులు) పరుగులు చేసి జట్టుకు రెండో విజయాన్ని అందించాడు. మొదట బ్యాటింగ్ చేసిన ముంబై ఢిల్లీకి 163 పరుగుల టార్గెట్‌ను సెట్ చేసింది. 18.1 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి టార్గెట్‌ను ఫినిష్ చేసింది ఢిల్లీ. ఛేజింగ్‌లో ఢిల్లీకి మొదట్లోనే పెద్ద షాక్ తగిలింది. ఓపెనర్ కేఎల్ రాహుల్ (1), నితీష్ రానా (0) తక్కువ పరుగులకే ఔట్ అయ్యారు. దీంతో రిజ్వీ, నిస్సంకా 44 (6 ఫోర్లు, 1 సిక్స్) స్కోర్ బోర్డును పరుగులు పెట్టించే బాధ్యతను తమపై వేసుకున్నారు. వీరిద్దరు కలిసి 67 పరుగుల పార్ట్‌నర్షిప్ నెలకొల్పారు.

నిస్సంకా ఔట్ అయిన తర్వాత.. రిజ్వీ మరింత దూకుడుగా ఆడాడు. దీంతో ఓడిపోతుందా అనే సందేహం నుంచి ఈజీగా చేజింగ్ చేసే దిశకు రిజ్వీ మ్యాచ్‌ను మలుపుతిప్పేశాడు. ముంబై బౌలర్లలో సాంట్నర్, కార్బిన్ బాష్, దీపక్ చాహర్ చెరో వికెట్ పడగొట్టారు. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన ముంబై.. నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 162 పరుగులు సాధించింది. సూర్యకుమార్ యాదవ్ 51 (3 ఫోర్లు, 2 సిక్సులు), రోహిత్ శర్మ 35 (5 ఫోర్లు, 1 సిక్సు) మినహా మిగతా బ్యాటర్లంతా చేతులెత్తేశారు. యువ పేసర్ ముఖేష్ కుమార్ ఆరంభంలోనే ర్యాన్ రిక్కల్‌టన్ (9), తిలక్ వర్మ (0) వికెట్లను పడగొట్టాడు. ఆ తర్వాత రోహిత్ శర్మతో కలిసి కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ జట్టు స్కోర్ బోర్డును పరుగులు పెట్టించే ప్రయత్నం చేశారు. కానీ అక్షర్ పటేల్ వీరిద్దరి పార్ట్‌నర్షిప్‌కు బ్రేక్ వేశాడు. రోహిత్‌ను 10వ ఓవర్‌లో పెవీలియన్‌కు పంపాడు. ఈ పిచ్ పై పటిష్టమైన ముంబై ఇండియన్స్ జట్టు మొదట బ్యాటింగ్ చేసి కేవలం 162 పరుగులు మాత్రమే చేసింది. ఢిల్లీ బౌలర్లు మొదట్నుంచీ కచ్చితమైన లైన్ అండ్ లెంగ్త్ తో బౌలింగ్ చేశారు. క్రమం తప్పకుండా వికెట్లు తీస్తూ ముంబై ఇండియన్స్ బ్యాటర్లు భారీ స్కోరు చేయకుండా అడ్డుకోవడంలో సక్సెస్ అయ్యారు.ముంబై ఇండియన్స్ తరఫున కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ హాఫ్ సెంచరీ సాధించాడు. సూర్య 36 బంతుల్లో 51 పరుగులు చేశాడు. అతని ఇన్నింగ్స్ లో 3 ఫోర్లు, రెండు సిక్సర్లు వచ్చాయి. మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ 26 బంతుల్లో 35 పరుగులు చేశాడు. ఢిల్లీ జట్టు ఐదుగురు బౌలర్లు వికెట్లు తీశారు. 18 పరుగులకే 2 వికెట్లు కోల్పోయిన దశలో మరో ఓపెనర్ రోహిత్ శర్మకు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ జత కలిశాడు. వీరిద్దరూ ఆచితూచి ఆడూతు చెత్త బంతులను బౌండరీలకు తరలించారు. వీరిద్దరి మధ్య 53 పరుగుల భాగస్వామ్యం నెలకొంది. రోహిత్ శర్మ 26 బంతుల్లో 5 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 35 పరుగులు చేశాక అక్షర్ పటేల్ బౌలింగ్ లో ఔటయ్యాడు. మరోవైపు సూర్యకుమార్ 36 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో 51 పరుగుల కీలక ఇన్నింగ్స్ ఆడాడు. లుంగి ఎంగిడి బౌలింగ్ లో వికెట్ల ముందు దొరికిపోయాడు.

చివర్లో నమన్ ధీర్ 21 బంతుల్లో 28 పరుగులు చేశాడు. నమన్ ధీర్ సైతం స్వేచ్ఛగా బ్యాటింగ్ చేయలేకపోయాడు. మరోవైపు ఆల్ రౌండర్ మిచెల్ సాంట్నర్ 13 బంతుల్లో 18 పరుగులు చేయగా, కార్బిన్ బాష్ 4 బంతుల్లో 11 పరుగులతో నాటౌట్‌గా నిలిచారు. లేకపోతే ముంబై 150 మార్క్ చేరడం కూడా కష్టమయ్యేదే. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లలో ముకేష్ కుమార్ 3 ఓవర్లలో 26 పరుగులిచ్చి 2 కీలక వికెట్లు పడగొట్టాడు. మిగతా బౌలర్లు లుంగీ ఎన్గిడి, అక్షర్ పటేల్, విపరాజ్ నిగమ్, నటరాజన్ తలో వికెట్ పడగొట్టారు. కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో స్టార్ బ్యాటింగ్ లైనప్ ఉన్నప్పటికీ ముంబై భారీ స్కోరు చేయలేకపోయింది.

అనంతరం సూర్యకుమార్ కూడా ఔట్ అవ్వడంతో జట్టు పీకల్లోతు కష్టాల్లోకి వెళ్లింది. ఆఖర్లో నమన్ ధిర్ 28 (2 ఫోర్లు, 1 సిక్స్), సాంట్నర్ (18లి) పరుగులు చేయడంతో జట్టు స్కోర్ 162కి చేరుకుంది. ఢిల్లీ బౌలర్లలో ముఖేష్ కుమార్ 2 వికెట్ల పడగొట్టగా.. అక్షర్ పటేల్, నటరాజన్, విప్రాజ్ నిగమ్, ఎంగిడి చోరో వికెట్ తీసుకున్నారు. 163 పరుగుల లక్ష్య ఛేదనలో ఢిల్లీ క్యాపిటల్స్‌కు ఆశించిన ఆరంభం దక్కలేదు. ఓపెనర్ కేఎల్ రాహుల్(1) మరోసారి నిరాశపర్చగా.. నితీష్ రాణా(0) రనౌటయ్యాడు. 7 పరుగులకే 2 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడ్డ జట్టును పాతుమ్ నిస్సంకతో కలిసి సమీర్ రిజ్వీ ఆదుకున్నాడు. స్లోగా ఉన్న వికెట్‌పై ఆచితూచి ఆడిన ఈ జోడీ ఆ తర్వాత ఎదురుదాడికి దిగింది.ముఖ్యంగా సమీర్ రిజ్వీ భారీ సిక్సర్లతో ముంబై బ్యాటర్లపై విరుచుకుపడ్డాడు. పాతుమ్ నిస్సంక ఔటైనా.. డేవిడ్ మిల్లర్ సాయంతో సెంచరీ దిశగా సాగాడు. తనదైన విధ్వంసంతో మ్యాచ్‌ను ముంబై నుంచి లాగేసుకున్నాడు. విజయం ముంగిట బోష్ బౌలింగ్‌లో రిజ్వీ ఔటైనా.. స్టబ్స్‌తో కలిసి మిల్లర్ విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు.

# నువ్వే చెప్పు నేను ఓవర్సీస్ ప్లేయర్ నా?

## నాగ్స్‌ను రివర్స్‌లో ప్రశ్నించిన విరాట్




ఇండియన్ ప్రీమియర్ లీగ్?లో ఏ జట్టైనా అత్యధికంగా నలుగురు ఓవర్సీస్ (ఫారిన్) ప్లేయర్లతోనే బరిలోకి దిగాలి. అంతకంటే ఒక్క ప్లేయర్?ను కూడా మ్యాచ్?లో ఆడేందుకు అనుమతించరు. ఐపీఎల్?లో ఫారిన్ ప్లేయర్ల విషయంలో ఉన్న నిబంధన ఇది. ఈ రూల్ తొలి సీజన్? నుంచే కొనసాగుతూ వస్తోంది. అయితే ప్రస్తుత సీజన్?లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు మాత్రం ఐదుగురు ఓవర్సీస్ ప్లేయర్లతో ఆడుతోందని సోషల్ మీడియాలో నెటిజన్లు పోస్టులు పెడుతున్నారు. దీనిపై బెంగళూరు కమెడియన్ మిస్టర్ నాగ్స్, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీని వివరణ అడిగాడు. కొంతకాలంగా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ టీమ్ఇండియాకు మ్యాచ్?లు లేని సమయంలో లండన్?కు వెళ్లిపోతున్నాడు. అతడు కుటుంబంతో కలిసి అక్కడే ఉంటున్నాడు. భార్య అనుష్క శర్మ, పిల్లలతో కలిసి విరాట్ లండన్ వీధుల్లో చక్కర్లు కొడుతున్న వీడియోలు సైతం అప్పుడప్పుడు సోషల్ మీడియాలో వస్తుంటాయి. దీంతో విరాట్ ఎక్కువగా సమయం లండన్?లోనే గడుపుతుండడంతో అతడు ఓవర్సీస్ ప్లేయర్ ఆయిపోయాడంటూ ఫ్యాన్స్ ఫన్నీగా మీమ్స్? చేస్తున్నారు. అందుకే ఆర్సీబీ ఐదుగురు ఓవర్సీస్ ప్లేయర్లతో బరిలోకి దిగుతుందంటూ సెటైర్లు పేలుస్తున్నారు. దీని గురించే ఆర్సీబీ ఇన్?సైడర్? షో లో విరాట్?ను నాగ్స్ అడిగాడు. 'ఆర్సీబీ టీమ్ ఐదుగురు ప్లేయర్లతో ఆడుతుందని నెటిజన్లు అంటున్నారు. వాళ్లు అలా ఎందుకు అంటున్నారో నాకు అర్థం కావడం లేదు. వాళ్లు ఏం చెప్పాలనుకుంటున్నారు?' అని నాగ్స్ అడగ్గా, విరాట్ ఒక్కసారిగా నవ్వేశాడు. 'నాకు కూడా తెలియదు. అయినా ఈ ప్రశ్న నన్ను ఎందుకు అడుతున్నావ్? అది ఫారిన్ ప్లేయర్లను అడుగు. నేను ఫారిన్ ప్లేయర్? కాదు. నువ్వే చెప్పు నేను ఓవర్సీస్ ప్లేయర్?నా?' అని రివర్స్?లో నాగ్స్?ను విరాట్ అడిగాడు. దీనికి 'కచ్చితంగా కాదు' అని అతడు రిప్లై ఇచ్చాడు. ఈ వీడియోను ఆర్సీబీ తమ సోషల్ మీడియాలో షేర్ చేసింది. దీనికి ఫన్నీ కామెంట్లు వస్తున్నాయి. ఫ్యామిలీతో లండన్?లోనే ఉంటున్న కారణంగా ఐపీఎల్?లోనూ ఆర్సీబీ మ్యాచ్?ల మధ్య ఎక్కువగా గ్యాప్ వస్తే తనను అక్కడికే పంపించాలని ఫ్రాంచైజీని విరాట్ కోరినట్లు ప్రచారం సాగుతోంది. ఇందుకోసం స్పెషల్ ఫ్లైట్? ఏర్పాటు చేయాలని విరాట్ అడిగితే, ఫ్రాంచైజీ కూడా ఓకే చెప్పిందని వార్తలు వచ్చాయి. అయితే అవన్నీ ఫేక్ అని విరాట్ కొట్టిపారేశాడు. అలాంటిదేమీ లేదని అన్నాడు. మిస్టర్ నాగ్ బెంగళురుకు చెందిన? ఒక కమెడియన్. అతని అసలు పేరు? డానిష్ సెయిట్ అలియాస్? డానీ. ఎదుటివారిని నొప్పించకుండా నవ్వించడం నాగ్స్? స్పెషాలిటీ. అతడు కొన్నేళ్లుగా ఐపీఎల్?లో ఆర్సీబీకో ట్రావెల్ చేస్తున్నాడు. ప్రతీ సీజన్?లో ఆర్సీబీ ప్లేయర్లతో ముఖ్యంగా విరాట్? కోహ్లీతో ఇలాంటి ఫన్నీ చిట్ చాట్ నిర్వహిస్తుంటాడు. ఈ క్రమంలోనే ఇద్దరి మధ్య మంచి బాండింగ్ ఏర్పడింది. సోషల్ మీడియాలో వస్తున్న ట్రోల్స్, మీమ్స్?ను ధైర్యంగా విరాట్?ను అడిగేస్తాడు. అందుకే ఇలాంటి ప్రశ్నలు విరాట్?ను అడగాలంటే నాగ్స్?కే సాధ్యమంటూ నెటిజన్లు కమెంట్లు చేస్తున్నారు.

# ఆర్చర్‌కు చుక్కలు చూపించిన వైభవ్ సూర్యవంశీ

ఐపీఎల్ 2026 సీజన్లో ప్రస్తుతం క్రికెట్ అభిమానులందరి నోటో వినిపిస్తున్న ఒకే ఒక్క పేరు యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ. కేవలం 15 ఏళ్ల వయసులోనే దిగ్గజ బౌలర్లను తన బ్యాటింగ్ పవర్‌తో భయపెడుతున్న ఈ రాజస్థాన్ రాయల్స్ 'వండర్ బాయ్' నేడు గుజరాత్ టైటాన్స్‌తో జరగబోయే కీలక పోరుకు ముందు నెట్స్‌లో బీభత్సం సృష్టించాడు. వైభవ్ సూర్యవంశీ బ్యాటింగ్ శైలి చూస్తుంటే.. అప్పుడే అంతర్జాతీయ స్థాయి అనుభవం ఉన్న ఆటగాడిలా కనిపిస్తున్నాడని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీ సోషల్ మీడియాలో షేర్ చేసిన ఓ 46 సెకన్ల వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. ఇందులో ఇంగ్లాండ్ స్టార్ పేసర్ ప్రపంచంలోని అత్యంత వేగవంతమైన బౌలర్లలో ఒకరైన జోఫ్రా ఆర్చర్ వేస్తున్న నిప్పులు చెరిగే బంతులను వైభవ్ ఏమాత్రం తడబడకుండా ఎదుర్కోవడం విశేషం. సాధారణంగా జోఫ్రా ఆర్చర్ వేగానికి దిగ్గజ బ్యాటర్లే డిఫెన్స్‌లో పడతారు. కానీ వైభవ్ సూర్యవంశీ మాత్రం క్రీజులో నిలబడి భారీ సిక్సర్లు, క్లాసీ ఫోర్లతో విరుచుకుపడ్డాడు. ఈ వీడియో చూసిన అభిమానులు.. జోఫ్రా ఆర్చర్‌నే వదలని ఈ కుర్రాడిని ఆపడం ఎవరి తరమని చర్చించుకుంటున్నారు. ఈ సీజన్ తొలి మ్యాచ్‌లోనే సీఎస్కే బౌలర్లపై వైభవ్ సూర్యవంశీ సృష్టించిన విధ్వంసం



అంతా ఇంతా కాదు. కేవలం 15 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకుని.. ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత వేగవంతమైన హాఫ్ సెంచరీ సాధించిన ఆటగాళ్లలో ఒకడిగా నిలిచాడు. ఆ మ్యాచ్‌లో 305.88 అద్భుతమైన స్ట్రైక్ రేట్‌తో కేవలం 17 బంతుల్లో 52 పరుగులు సాధించి రాజస్థాన్ రాయల్స్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. వైభవ్ ఇన్నింగ్స్‌లో 4 ఫోర్లు, 5 కళ్లు చెదిరే సిక్సర్లు ఉండటం గమనార్హం.వైభవ్ సూర్యవంశీ 2025లో రాజస్థాన్ రాయల్స్ తరఫున ఐపీఎల్ అరంగేట్రం చేశాడు. ఇప్పటివరకు ఆడిన కేవలం 8 మ్యాచ్‌ల్లోనే వైభవ్ 304 పరుగులు సాధించి అందరి దృష్టిని ఆకర్షించాడు. వైభవ్ సూర్యవంశీ స్ట్రైక్ రేట్ 218.70గా ఉందంటేనే అతని దూకుడు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఐపీఎల్ చరిత్రలో సెంచరీ సాధించిన అతి పిన్న వయస్కుడిగా రికార్డు సృష్టించడమే కాకుండా.. కేవలం 35 బంతుల్లోనే గుజరాత్ టైటాన్స్‌పై గతంలో సెంచరీ బాది, లీగ్ చరిత్రలో రెండో వేగవంతమైన సెంచరీ రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా గుజరాత్ టైటాన్స్ జట్టుతో జరగబోయే మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ మరోసారి తన బ్యాట్‌తో మ్యాజిక్ చేస్తాడేమో చూడాలి. గుజరాత్ జట్టులో ఉన్నకగిసో రబాడ, మహమ్మద్ సిరాజ్ వంటి అంతర్జాతీయ స్టార్ పేసర్లను ఈ 15 ఏళ్ల కుర్రాడు ఎలా ఎదుర్కొంటాడనేది ఇప్పుడు క్రికెట్ ప్రపంచంలో హాట్ టాపిక్‌గా మారింది. ప్రాక్టీస్‌లో ఆర్చర్‌ను ఉతికేసిన ఈ వండర్ బాయ్, మ్యాచ్‌లో కూడా అదే విధ్వంసం కొనసాగిస్తే రాజస్థాన్ రాయల్స్ ఖాతాలో మరో విజయం చేరడం ఖాయం. వైభవ్ సూర్యవంశీ రూపంలో రాజస్థాన్ రాయల్స్ జట్టుకు ఓ గొప్ప ఆయుధం లభించింది. ఈ కుర్రాడి దూకుడు చూస్తుంటే రాజస్థాన్ ఈసారి టైటిల్ రేసులో అందరికంటే ముందుండేలా కనిపిస్తోంది. మరి నేటి మ్యాచ్‌లో వైభవ్ ఎలాంటి విన్యాసాలు చేస్తాడో వేచి చూడాల్సిందే!

## స్వదేశానికి వెళ్లిన సన్‌రైజర్స్ ఆటగాడు ప్యాట్ కమిన్స్

పాట్ కమిన్స్ గత కొంతకాలంగా వెన్నునొప్పితో సతమతమవుతున్నాడు. ఈ గాయం కారణంగానే ఆయన గతేడాది యాషెస్ సిరీస్‌తో పాటు టీ20 ప్రపంచకప్‌కు కూడా దూరమయ్యాడు. ఐపీఎల్ 2026 ప్రారంభానికి ముందే తాను మొదటి సగం మ్యాచ్‌లకు అందుబాటులో ఉండనని కమిన్స్ స్పష్టం చేశాడు. ప్రస్తుతం నెట్స్‌లో బౌలింగ్ ప్రాక్టీస్ చేస్తున్నప్పటికీ, పూర్తిస్థాయిలో బరిలోకి దిగేందుకు ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు నుంచి అనుమతి లభించలేదు. దీంతో తుది స్కాన్, ఫిట్‌నెస్ క్లియరెన్స్ కోసం ఆయన స్వదేశానికి వెళ్లాల్సి వచ్చింది. దీంతో హైదరాబాద్ జట్టుకు భారీ షాక్ తగలనుంది. కమిన్స్ గైర్హాజరీలో విధ్వంసకర బ్యాటర్ ఇషాన్ కిషన్ సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు నాయకత్వం వహిస్తున్నాడు. కిషన్ సారథ్యంలో హైదరాబాద్ ఈ సీజన్ మొదటి మ్యాచ్‌లో బెంగళూరు చేతిలో ఓడిపోయినప్పటికీ, రెండో మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్‌పై 65 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించి ఫామ్‌లోకి వచ్చింది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో ఆరో స్థానంలో ఉన్న హైదరాబాద్, తన తదుపరి మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌తో తలపడనుంది. కమిన్స్ తిరిగి వచ్చే వరకు కిషనే జట్టును నడిపించనున్నాడు. తాజా సమాచారం ప్రకారం, ఆస్ట్రేలియాలో జరిగే వైద్య పరీక్షల్లో కమిన్స్ ఫిట్‌గా ఉన్నట్లు తేలితేనే ఆయన తిరిగి భారత్‌కు వచ్చే అవకాశం ఉంది. ఏప్రిల్ 17 నాటికి ఆయన మళ్ళీ జట్టుతో కలిసే అవకాశం ఉందని తెలుస్తోంది. ఒకవేళ స్కాన్ నివేదికలు ప్రతికూలంగా వస్తే, ఈ



సీజన్ మొత్తానికి ఆయన దూరం కావచ్చు. కమిన్స్ లేని పక్షంలో జట్టులో విదేశీ ఆటగాళ్లుగా ట్రావిస్ హెడ్, హెన్రిచ్ క్లాసెన్, ఇషాన్ మలింగ వంటి వారు కీలకం కానున్నారు. పాట్ కమిన్స్ కేవలం అద్భుతమైన బౌలర్ మాత్రమే కాదు, చతురత కలిగిన నాయకుడు కూడా. గత సీజన్‌లో జట్టును ముందుండి నడిపించిన ఆయన అనుభవం ఇప్పుడు సన్‌రైజర్స్‌కు ఎంతో అవసరం. అయితే ఇషాన్ కిషన్ నాయకత్వంలో యువ ఆటగాళ్లు రాణిస్తుండటం జట్టుకు సానుకూల అంశం. రేపు రాజీవ్ గాంధీ స్టేడియంలో లక్నోతో జరిగే మ్యాచ్‌లో హైదరాబాద్ విజయం సాధించి పాయింట్ల పట్టికలో ముందుకు వెళ్లాలని పట్టుదలగా ఉంది.

# చెన్నైపై మాజీ క్రికెటర్ సుబ్రమణ్యం బద్రినాథ్ ఫైర్

2026 ఐపీఎల్?లో చెన్నై సూపర్ కింగ్స్ వరుసగా రెండు మ్యాచ్?ల్లో ఓడిపోవడాన్ని ఆ ఫ్రాంచైజీ అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. తాజాగా పంజాబ్?తో మ్యాచ్ అనంతరం స్టేడియం బయటే జట్టు ఆట తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా వేలంలో భారీ ధర దక్కించుకున్న కార్తిక్ శర్మ రెండు మ్యాచ్?ల్లోనూ తీవ్రంగా నిరాశపర్చాడు. దీనిపై తాజాగా చెన్నై మాజీ క్రికెటర్ సుబ్రమణ్యం బద్రినాథ్ స్పందించాడు. కార్తిక్ శర్మతోపాటు ప్రశాంత్ వీర్?ను అధిక ధరకు కొనుగోలు చేశారని అన్నాడు. అలాగే మ్యాచ్?ల విషయంలో సీఎస్కే అనుసరిస్తున్న స్ట్రాటజీలపైన మండిపడ్డాడు. అసలు ఇలాంటి ఐడియాలు ఎవరిస్తున్నారో అంటూ ఫైర్ అయ్యాడు. ముఖ్యంగా కార్తిక్, ప్రశాంత్ వీర్?పై పెట్టిన భారీ పెట్టుబడి గురించి ప్రస్తావించాడు. ఈ మేరకు పంజాబ్?తో మ్యాచ్? అనంతరం తన యూట్యూబ్ ఛానెల్?లో మాట్లాడుతూ యువ ఆటగాళ్ల ఎంపికపై సెన్సేషనల్ కామెంట్స్ చేశాడు. 'అసలు కార్తిక్, ప్రశాంత్?ను తీసుకోవాలని చెన్నైకి ఎవరు సలహా ఇచ్చారో తెలియదు. వాళ్లు పరుగులు సాధిస్తే నేను కచ్చితంగా ఆశ్చర్యపోతాను. ఒకవేళ వాళ్లిద్దరూ రన్స్ చేసినా అవి అదృష్టం కొద్దీ వచ్చినవే అనుకుంటా. ఈ ఇద్దరూ మంచి ఆటతీరుతో, నాణ్యమైన షాట్లు ఆడాతారని నాకైతే నమ్మకం లేదు. నా లెక్క ప్రకారం ఈ ఇద్దరికీ భారీ ధర పెట్టారు. ఇద్దరిపై చెరో రూ.14 కోట్లు వెచ్చించడం సీఎస్కే చేసిన పెద్ద తప్పు. ఒకవేళ ఈ సీజన్?లో వాళ్లు అద్భుతంగా ఆడితే అందరూ సెలబ్రేట్ చేసుకునే వాళ్లే. 'కానీ ఫెయిల్ అయితే మాత్రం వాళ్లను కొనుగోలు చేయడం అనేది అత్యంత భారీ తప్పిదం అని భావిస్తారు. వీళ్ల విషయంలో ఇప్పుడు అదే జరుగుతోంది. అర్షదీప్ సింగ్, బార్ట్‌లెట్ బౌలింగ్ చేస్తున్నప్పుడు, వాళ్లకు ఏమాత్రం తోచడం లేదు. ప్రశాంత్ తన బ్యాట్ పైకి ఎత్తేలోపే బంతి అతని పక్కనుంచి దూసుకుపోయింది. నిజం చెప్పాలంటే, వాళ్లు తమ జీవితంలో ఇలాంటి బౌలింగ్‌ను ఎప్పుడూ ఎదుర్కోలేదు' అని బద్రినాథ్ అన్నాడు. అలాగే గత మ్యాచ్?లో 43 పరుగులు బాదినప్పటికీ జెమీ ఓవర్టన్?ను జట్టులోంచి తప్పించి పంజాబ్?తో మ్యాచ్?లో ప్రశాంత్ వీర్?ను తీసుకోవడంపై మండిపడ్డాడు. స్పిన్ ఆల్?రౌండర్ అయిన ప్రశాంత్?ను తీసుకున్నా, అతడితో ఒక్క ఓవర్ కూడా బౌలింగ్ చేయించలేదు. దీంతో సీఎస్కే స్ట్రాటజీపై ఫైర్ అయ్యాడు. 'ఎమ్?ఎస్ ధోనీ ఒక పద్ధతిలో ముందుకెళ్తాడు. కానీ ఈ మ్యాచ్?లో చెన్నై ఇద్దరు ఓవర్సీస్ ప్లేయర్లతోనే బరిలోకి దిగింది. ముఖ్యంగా గత మ్యాచ్?లో అద్భుతంగా రాణించిన ఓవర్టన్?ను పక్కనపెట్టేసి స్పిన్ ఆల్?రౌండర్ ప్రశాంత్ వీర్?ను తీసుకున్నారు. ఓవర్టన్ బ్యాటింగ్?, బౌలింగ్? రెండింట్లోనూ రాణించగలడు. అలాంటోడిని కాదని ప్రశాంత్?ను ఆడించారు. మరి ప్రశాంత్?కు బౌలింగ్? ఇచ్చారా? అంటే అదీ లేదు. ఇదేం స్ట్రాటజీ. అసలు అతడిని జట్టులోకి ఎందుకు తీసుకున్నారు. ప్రశాంత్ 20 బంతుల్లో 50 పరుగులు బాదుతాడని అనుకుంటున్నారా? మీ ప్లాన్స్ అర్థం చేసుకోవడం అసాధ్యం' 'అసలు వేలం ప్రక్రియనే సరిగ్గా జరగలేదు. కానీ, ఆ విషయం గురించి ఇప్పుడు బాధపడి ప్రయోజనం లేదు. కనీసం మీకు అందుబాటులో ఉన్న వనరులను సమర్థంగా ఉపయోగించుకొని సరైన వ్యూహాలను అమలు చేయండి. గత మ్యాచ్‌లో అద్భుతంగా రాణించిన ఓవర్టన్‌ను కూర్చోబెట్టారు. ప్రశాంత్ వీర్‌తో బౌలింగ్ కూడా చేయించలేదు. కనీసం 'ఇంపాక్ట్' ప్లేయర్?గానైనా జట్టులోకి తీసుకునేందుకు వీలుగా అకీల్ హొసేన్‌ను 15 మంది సభ్యుల జట్టులో కూడా చేర్చలేదు. అసలు సీఎస్కే ఏం చేస్తోందో అర్థం చేసుకోవడం అసాధ్యం' అని చెన్నై స్ట్రాటజీలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. కాగా, గతేడాది



జరిగిన వేలంలో చెన్నై కార్తిక్ శర్మ, ప్రశాంత్? వీర్?ను చెరో రూ.14.20 కోట్లకు కొనుగోలు చేసింది. భారీ అంచనాలతో బరిలోకి దిగిన కార్తిక్ రెండు మ్యాచ్?ల్లో చేసిన 19 పరుగులే. ఇక నిన్నటి మ్యాచ్?లో ఆడిన ప్రశాంత్ ఏడు బంతులు ఎదుర్కొని 6 రన్స్? మాత్రమే చేశాడు.

Edited, Published and Owned by Baddala LaKshmi Narayana, and Printed at BADDAL Publications, #B.No.28/07, R.G.K. Apartments, Bellary Road, Kurnool - 518 003. A.P.
Editor Baddala Lakshmi Narayana, Redg. No. APTEL/2011/40367. chattamnews@gmail.com. baddalpublications@gmail.com. Cell: 916000 3999 / 4999 / 5999